




# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 15-05-2022 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 203 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## సీఎం జగన్ పర్యటనకు ఏర్పాట్లు



గణపవరం(పశ్చిమగోదావరి): ఈనెల 16న గణపవరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది.

వైఎస్సార్ రైతు భరోసా పథకంలో రైతులకు సీఎం చెక్కులు పంపిణీ చేయనున్నారు. ఈ పర్యటన కోసం ఇప్పటికే హెలిప్యాడ్ నిర్మాణం పూర్తికా వచ్చింది. హెలికాప్టర్ ట్రయల్‌రన్ పూర్తి చేశారు. హెలిప్యాడ్ నుంచి ముఖ్యమంత్రి ప్రత్యేక వాహనశ్రేణిలో నేరుగా సభాస్థలికి చేరుకుంటారు. ఇందుకోసం ప్రధాన రోడ్డుకు చేరడానికి ప్రత్యేకంగా రోడ్డును నిర్మించారు.

అలాగే సీఎం పర్యటించే దారిలో పారిశుధ్య పనులు ముమ్మరం చేశారు. ఏలూరు ఆర్డీఓ పెంచల కిషోర్ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. హెలికాప్టర్ దిగినప్పుడు దుమ్ము రేగకుండా ఆ ప్రాంతం వాటరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మైదానంలో భారీ సభావేదికను

తరువాయి 2లో..

## బలహీనతల నుంచి
# బాబు బయటపడాలి

- చంద్రబాబు జాతీయ స్థాయి అబద్ధాల కోరు
- త్వరలో జపాన్ లో ఏపి రోడ్ షో- పెట్టుబడుల ఆకర్షించేలా ప్రణాళిక
- ఒకే రోజులో 1 లక్షకు పైగా దిశ యాప్ డౌన్లోడ్ చేసుకున్న మహిళలు
- క్రిష్ణా జిల్లా పోలీసుల పనితీరు భేష్
- ట్విట్టర్ వేదికగా ఎంపీ( రాజ్యసభ) విజయసాయిరెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పవర్ లేకపోతే జీవించలేమనే బలహీనత నుంచి చంద్రబాబు ముందు బయటపడాలని, ఆ భయం వల్లే వ్యవస్థలను మేనేజ్ చేశాడని, మేనిప్యులేషన్లతో సీఎం కుర్చీ శాశ్వతం అనుకున్నాడని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. చంద్రబాబు చేసిన అరాచకాలు కాలనాగుల్లా తరుముతుంటే అధికారం కోసం ఆరాటపడి ప్రయోజనం లేదని అన్నారు. 73 ఏళ్ల వయసులో తలెత్తుకొని గర్వంగా బ్రతకాలని తలదించుకునే కాదని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలనతో ప్రతిపక్ష నేత చంద్రబాబు పొలిటికల్ గ్రాఫ్ కుంచించుకుపోయిందని, సీఎం జగన్ అధికారం చేపట్టిన మొదటి ఏడాది చంద్రబాబు నా బ్రమరావతి, నా 29 గ్రామాలంటూ హడావిడి మెదలెట్టాడని, రెండో ఏడాది విజయవాడ, గుంటూరు మున్సిపాలిటీలు గెలిపించండి చాలు అన్నాడని, మూడో ఏడాది కనీసం కుప్పంలోనైనా గెలిపించండి అని అంటున్నాడని, ఇక నాలుగో ఏడాది ఏమంటాడో వేచి చూడాలన్నారు. సీఎం జగన్ తన మూడేళ్ల పాలనలో కుప్పంను మున్సిపాలిటీ చేసారని,

తరువాయి 2లో..

# శ్రీవారి ఆలయ మహా సంప్రోక్షణకు రండి

- ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ కు టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆహ్వానం



భువనేశ్వర్ (విజయభాను న్యూస్): ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం మహాసంప్రోక్షణ కార్యక్రమానికి హాజరు కావాలని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ను ఆహ్వానించారు. శనివారం సాయంత్రం చైర్మన్ ముఖ్యమంత్రిని ఆయన అధికారిక నివాసంలో కలిసి శ్రీవారి ప్రసాదాలు,ఆహ్వాన పత్రిక అందజేసి శాలువతో సన్మానించారు.

మే 21 వ తేదీ నుంచి ఆలయ మహాసంప్రోక్షణకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని సుబ్బారెడ్డి ముఖ్యమంత్రి కి తెలియజేశారు. 26వ తేదీ విగ్రహ ప్రతిష్ఠ, మహా సంప్రోక్షణ, ఆవాహన ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరుగుతాయని చైర్మన్ వివరించారు. కార్యక్రమానికి హాజరవుతానని సిఎం తెలియజేశారు. అంతకుముందు చైర్మన్ వైవి సుబ్బారెడ్డి భువనేశ్వర్ లో ఆలయ నిర్మాణ పనులు, మహాసంప్రోక్షణకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళ్యాణమండపంలోని గదులకు ఎసి సదుపాయం కల్పించాలని భక్తులు చైర్మన్ కు కోరారు. వెంటనే ఈ ఏర్పాటు చేయాలని చైర్మన్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీవారి సేవకులతో అక్కడి వసతులు, ఇతర అంశాలపై మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు.

# కష్టపడితే తెలంగాణలో అధికారం బీజేపీదే..

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



హైదరాబాద్ (విజయభాను న్యూస్) : నేతలంగా కష్టపడితే తెలంగాణలో అధికారం బీజేపీదేనని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలని బీజేపీ సీనియర్ నేత, కేంద్రమంత్రి అమిత్ షా ఆకాంక్షించారు. శనివారం హైదరాబాద్ పర్యటన సందర్భంగా.. శంషాబాద్ నోవాటెల్ హొటల్‌లో బీజేపీ కోర్ కమిటీ భేటీకి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా.. తెలంగాణలో పార్టీ పరిస్థితిని నేతలంతా అమిత్ షాకు వివరించగా, ప్రతిగా ఆయన నేతలకు రాజకీయ దిశానిర్దేశం చేశారు.

టీఆర్ఎస్‌తో పోటీ, బీజేపీకి అవకాశాలపై అమిత్ షాకు వివరణ ఇచ్చారు నేతలు. గత రెండేళ్లుగా పార్టీ అన్ని విషయాల్లో మెరుగుపడిందన్న బీజేపీ నేతలు.. పార్లమెంట్, దుబ్బాక, గ్రేటర్, హుజురాబాద్ ఎన్నికల ప్రస్తావన అమిత్ షా దగ్గర తీసుకొచ్చారు. ఆపై మీడియాలో వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక కథనాలను ఆయనకు చూపించారు. ప్రాంతాల వారీగా పార్టీ పరిస్థితిని అమిత్‌షాకు వివరించిన నేతలు.. ఈ క్రమంలో నియోజకవర్గానికి ముగ్గురు ఆశావహుల పేర్లను సిద్ధం చేస్తున్నట్లు నేతలు అమిత్ షాకు వివరించారు.

ఈ సందర్భంగా.. ప్రజలు బీజేపీ వైపే ఉన్నారని, కష్టపడితే తెలంగాణలో అధికారం బీజేపీదేనిన నేతలతో అమిత్‌షా పేర్కొన్నట్లు తెలుస్తోంది.

అందరూ కలిసి పని చేయాలని నేతలకు సూచించారాయన. తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. టీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టాలని, ముఖ్యంగా కేంద్రం ఏం చేయలేదన్న వాదనకు గట్టి కౌంటర్ ఇవ్వాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా అభ్యర్థులు గురించి తెలుసుకున్న అమిత్ షా.. తెలంగాణలో బీజేపీ పరిస్థితి చాలా బాగుందని కితాబిచ్చారు.

# విదేశీ విద్యార్థులు "గీతం రాయబారులు"

## ప్రత్యేక పట్టభద్రుల దినోత్సవంలో రిజిస్ట్రార్

*గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో స్టడీ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రవేశాలు పొందిన వివిధ దేశాల విద్యార్థులను అంతర్జాతీయంగా గీతం పేరు ప్రఖ్యాతులను విస్తరింప చేసే గీతం రాయబారులుగా పరిగణిస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పేర్కొన్నారు. గీతంలో వివిధ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశాలకు తిరిగి వెళుతున్న విద్యార్థులకు*

వార్త 8లో

### ఆర్ఎఫ్, మైక్రోవేవ్ సాంకేతికతపై VIT-AP లో
# జాతీయ స్థాయి వర్క్‌షాప్



అమరావతి: వీఐటీ -ఏపీ విశ్వవిద్యాలయంలో ఆర్.ఎఫ్, మైక్రోవేవ్ సాంకేతికతపై జాతీయ వర్క్‌షాప్ ప్రారంభమైంది. శనివారం (మే 14న) వర్చువల్‌గా మొదలైన ఈ వర్క్‌షాప్ వారం రోజుల పాటు కొనసాగనుందని వర్సిటీ అధికారులు వెల్లడించారు. దీంట్లో ఔత్సాహిక పరిశోధకులు, అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్

తరువాయి 2లో..

## రాజకీయాల కోసం అమరావతిని బలిపెట్టొద్దు

### భాజపా ఎంపీ జీవీఎల్

అమరావతి: తెదేపాను దెబ్బతీసేందుకే అమరావతిని నిర్లక్ష్యం చేశారని భాజపా ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆరోపించారు. అమరావతి పరిధిలోని ప్రాంతాల్లో నిర్మాణాలను పరిశీలించిన అనంతరం తుళ్లూరు రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబును రాజకీయంగా దెబ్బతీసేందుకు వైకాపా యత్నిస్తోందని చెప్పారు. రాజకీయాల కోసం అమరావతిని బలిపెట్టొద్దన్నారు.

హైకోర్టు తీర్పు తర్వాత కూడా మూడు రాజధానులు అనడం తప్పని..ఆ తీర్పును ధిక్కరించేలా వైకాపా ప్రభుత్వ వైఖరి ఉందని జీవీఎల్ నరసింహారావు విమర్శించారు. అమరావతే ఏకైక రాజధానిగా కొనసాగాలని తమ పార్టీ తీర్మానం చేసి చెప్పిందన్నారు. హైకోర్టు తీర్పు అమల్లో ఉండగా.. మూడు రాజధానులు

తరువాయి 2లో..




# యోగా నిత్యజీవనంలో భాగంగా మారాలి

## రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : యోగ సాధన నిత్య జీవితంలో భాగంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ యోగా విలేజ్‌లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా మహోత్సవ్ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణకు యోగా ఒక ఉపకరణంగా నిలుస్తుందన్నారు. మనోశక్తి కారకంగా, అలౌకిక ఆనంద దాయినిగా యోగా నిలుస్తుదన్నారు. ఆరోగ్య భారతావని యోగ సాధనతోనే సాధ్యపడుతుందన్నారు. శారీరక వ్యాయామంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వీకరించడం ఎంతో అవసరమన్నారు. యువత తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. మీ భవితకు మీరే నిర్ధేశకులనే విషయం మరువరాదన్నారు. యోగా విభాగాదిపతి ఆచార్య కె.రమేష్ బాబు వేద సంపదగా యోగా నిలుస్తుందని, శరీరం మనస్సుపై నియంత్రణ కలిగించే శక్తి యోగాకు ఉందన్నారు. యోగా సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భాను కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.

ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ యోగా విశిష్టతను నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తించారన్నారు. యువత యోగాను సాధన చేస్తూ భవిష్యత్ తరాలకు చేరువ చేయాల్సిన బాధ్యతను స్వీకరించాలన్నారు.

కార్యక్రమంలో యోగా విభాగం సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు,. విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించి, ప్రాథమిక శిక్షణ అందించారు.

## విశాఖ ఉత్తరం 53వార్డులో గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె.కె రాజు



మద్రిపాలెం (విజయభాను న్యూస్):

గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమం లో బాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలి,53వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,సచివాలయం & వాలంటరీ సిబ్బందితో కలిసి వార్డు 1086296 సచివాలయం పరిదిలో మద్రిపాలెం శివనగర్1,2,హర్ష నగర్ ప్రాంతాల్లో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం గడచిన మూడు సంవత్సరాలలో నవరత్నాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరిని కలుసుకున్నారు.అలాగే ఇంకా వారి సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలోనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి సంక్షేమ కార్యక్రమం అందుతుందని హర్షం వ్యక్తం చేసిన ప్రజలు.. ఈ కార్యక్రమంలో కె.కె. రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్న వైకాపా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంగా పని చేయాలని నెడ్ క్యాప్ ఛైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవరత్నాల కమిటీ ఛైర్మన్ నారాయణ మూర్తి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్, సీతంరాజు సుధాకర్, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు,స్టాండింగ్ కమిటీ మెంబర్ శశికళ,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, ఆళ్ల లీలావతి శ్రీనివాస్,కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు చల్ల ఈశ్వరరావు, నీలిరవి,కె.పి రత్నాకర్,డైరెక్టర్లు నూకరాజు,కిరణ్ రాజు,తుళ్ళి చంద్రశేఖర్,షేఖ్ బాబ్జి,రామలక్ష్మి,జ్ఞానేశ్,హనుమంతు,సుశీల,ఆదిలక్ష్మి,జయ,రవనమ్మ,సుజాత,పాత్రుడు,ఝాన్సి, సూర్య, చిరంజీవి, రాఘవులు,వస0తల అప్పారావు,చిన్న,కృప,సునీల్,మల్లిక్,తదితరులు పాల్గొన్నారు.





## ఉండి నియోజక వర్గ బాధ్యతలు పివీఎల్ కి ఇవ్వడం హర్షించదగ్గ విషయం

### డిసిసిబి ఛైర్మన్ పివీఎల్ కి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్సీపీ అరివెల్లి బలరాముడు



పశ్చిమ గోదావరి /ఉండి(విజయభాను న్యూస్) : డిసిసిబి ఛైర్మన్, ఉండి నియోజక వర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ పివీఎల్ నరసింహ రాజుని ఆయన కార్యాలయం నందు వైసీపీ, తమ్మినేని యువసేన అరివెల్లి బలరాముడు(పాందువ్వ) శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. పివీఎల్ కి పుష్పగుచ్చం ఇచ్చిన ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఉండి నియోజక వర్గం లో నరసింహరాజు ఆధ్వర్యాన గడప గడపకు మన ప్రభుత్వం అనే చక్కని కార్యక్రమం చేపట్టారని, ఈ కార్యక్రమం రోజున ఆయన్ని కలవడం మరియు భారీ బైక్ ర్యాలీగా కొండేపూడి వెళ్ళడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని బలరాముడు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగిందని అన్నారు. పాలకోడేరు మండలం కొం డేపూడి, గొల్లల కొడేరు లో పివీఎల్ అభిమానులు,ప్రజలు బ్రహ్మరథం పలికారని, గజ మాల తో ఆయన్ని సత్కరించారనీ అన్నారు. జగన్మోహన్ రెడ్డి చెప్పిందే చేస్తారు, చేసిందే చెప్తారు అని ప్రజానీకం అన్నారని బలరాముడు పేర్కొన్నారు. మళ్లీ నియోజక వర్గ భాద్యతలు పివీఎల్ నరసింహరాజు కి ఇవ్వడం హర్చించదగ్గ విషయమని బలరాముడు తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు ప్రజానీకం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూమి స్వాధీనం




మధురవాడ (విజయభాను న్యూస్) : ఆక్రమణ దారులపై రెవిన్యూ అధికారులు కొరడా జులిపించారు ఉన్నతాధికారుల ఆదేశాలతో కబ్జా భూమిని స్వాధీన పరుచుకున్నారు. మహా విశాఖ జీవీఎంసీ జోన్ 2 పరిధి 5వ వార్డు మారికవలస, పరదేశి పాలెం కు చెందిన సర్వే నెంబర్ 173/3 ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. సుమారు 150 గజాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. తహశీల్దార్ పాల్‌కిరణ్ ఆదేశాలు మేరకు గ్రేడ్ 1 వి.ఆర్.ఓ శ్యామ్ సుందర్, గ్రేడ్ 2 వి.ఆర్.ఓ దుర్గా పార్వతి, వి ఆర్ ఏ లు అప్పల రాజు, శ్రీను లతో కూడిన రెవెన్యూ బృందం ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డులు పెట్టారు. గతంలో ఇదే సర్వే నంబర్ లో ఏర్పాటు చేసిన బోర్డును తొలగించి ఎదేచ్ఛగ అక్రమదారుడు దర్గాగా నిర్మించుకుంటున్నడు. ప్రభుత్వ భూమి ఆక్రమణలు ఆదిలోనే అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఫిర్యాదోచ్చినప్పుడే రెవెన్యూ అధికారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. మధురవాడ పరిసర ప్రాంతాల పరిధిలో ఈ తరహా ఘటనలు సర్వసాధారణంగా మారాయనీ వార్తలు గుప్పుమంటున్నాయి.

ఈ సందర్భంగా మండలం తహశీల్దార్ పాల్‌కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారు ఎంతటివారైనా ఉపేక్షించేందిలేదని హెచ్చరించారు.

మొదటి పేజీ తరువాయి

## సీఎం జగన్ పర్యటనకు ఏర్పాట్లు

నిర్మిస్తున్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు, మంత్రులు, రాష్ట్రస్థాయి నాయకులు, అధికారులు కూర్చునే విధంగా సువిశాలమైన సభావేదికను నిర్మిస్తున్నారు. సభలో పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొననున్న దృష్ట్యా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సభాప్రాంగణానికి రావడానికి ప్రజలు ఇబ్బంది పడకుండా ఐదు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే**

ముఖ్యమంత్రి పాల్గొనే సభావేదిక నిర్మాణ పనులను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు పరిశీలించారు. సభకు తరలివచ్చే రైతులు, ప్రజలకు సిట్టింగ్ ఏర్పాటుపై చర్చించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ పరిశీలించారు. గురువారం రాత్రి వ్యవసాయ శాఖ జిల్లా, స్థానిక అధికారులతో సమావేశమై స్టాల్స్‌పై చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నేతలు, గణపవరం, సరిపల్లె, బువ్వనపల్లి గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులతో సమావేశమై పార్టీపరంగా ఏర్పాట్లపై చర్చించారు.

**పటిష్ట భద్రతా ఏర్పాట్లు: ఎస్పీ**

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఈనెల 16న పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ తెలిపారు. శుక్రవారం ఆయన గణపవరంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పోలీసు అధికారులతో పర్యటించి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఎలాంటి ఘటనలూ తలెత్తకుండా, ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకూ రోడ్డు మార్గాన్ని పరిశీలించి ఏఏ ప్రదేశాల్లో ఎలాంటి బందోబస్తు ఏర్పాట్లు చేయాలో సూచించారు.

### ఆర్ఎఫ్, మైక్రోవేవ్ సాంకేతికతపై VIT-AP లో

## జాతీయ స్థాయి వర్క్‌షాప్

విద్యార్థులు.. Ansys, HFSS పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని మైక్రోవేవ్ రంగంలో తమ పరిశోధన లక్ష్యాలను చేరుకోవటానికి ఉపయోగపడనుంది. ఈ వర్క్‌షాప్‌నకు ప్రొఫెసర్ శరత్ కుమార్ పాత్రా (డైరెక్టర్, ఐఐఐటీ వడోదర) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో 5జీ /6జీ సమాచార రంగాల్లో ఆర్.ఎఫ్/ మైక్రోవేవ్‌ల ప్రాముఖ్యతను వివరించారు.

అనంతరం వీఐటీ-ఏపీ వర్సిటీ వీసీ ఎస్.వి. కోటరెడ్డి మాట్లాడుతూ.. మన దైనందిన జీవితంలో ఎలక్ట్రానిక్ పరికరాల ప్రాముఖ్యత, రక్షణ, వాణిజ్య, టెలికమ్యూనికేషన్ పరిశ్రమలో ఆర్.ఎఫ్, మైక్రోవేవ్ విభాగాల పాత్రను వివరించారు. ఐఐటీ రూర్కీ, ఎన్ఐటీ సిల్చార్, మిజోరం విశ్వవిద్యాలయం వంటి కేంద్ర విద్యా సంస్థలతో పాటు ప్రముఖ పరిశ్రమలకు చెందిన వక్తలు ఈ వర్క్‌షాప్‌లో ప్రసంగించనున్నారు. వర్క్‌షాప్‌కు **Entuple, Ansys, Anritsu, IEEE MTTS Society, IEEE APS Society** లు సహ స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నాయి.

ఈ వర్క్‌షాప్‌లో 13 రాష్ట్రాల నుంచి 59 మంది పాల్గొనగా.. వీరిలో 36 మంది దేశంలోని పలు ఎన్ఐటీలు, ఐఐఐటీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ఆల్ ఇండియా రేడియో, ప్రసిద్ధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి హాజరయ్యారు. మిగతా 23 మంది విశ్వవిద్యాలయ అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్‌లు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ సమన్వయకర్తలు డా.జయేంద్ర కుమార్, డా. ఖైర్నర్ వికాస్ విష్ణు, డా. చందు, డా. పెద్ద కృష్ణ, డా. బప్పాదిత్య రాయ్, డా. ఎం.జగదీశ్ చంద్ర (డీఎన్ అకాడెమిక్స్), పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయాల కోసం అమరావతిని బలిపెట్టొద్దు

లాంటి వేరే ప్రస్తావన చేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని చెప్పారు. హైకోర్టు తీర్పును సవాల్ చేసే సత్తా ఉంటే ఎందుకు చేయలేదని జీవీఎల్ ప్రశ్నించారు. ఇప్పటికైనా మొండివైఖరిని విడనాడి కనీస వసతులు కల్పిస్తే అమరావతి అభివృద్ధి చెందుతుందని జీవీఎల్ అభిప్రాయపడ్డారు.

## బలహీనతల నుంచి బాబు బయటపడాలి

40 ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు చేత కుప్పంలో ఇల్లు కట్టుకునేలా చేసారని, ప్రపంచానికే పాఠాలు నేర్పాననే బాబుకు గుణపాఠం నేర్పారని అన్నారు. నా అమరావతి, నా బినామీలు, నా పచ్చ మీడియా, నా కులపోళ్ళు అన్నది పచ్చ నాయకుడు చంద్రబాబు నినాదమైతే, నా రాష్ట్ర ప్రజలు, నా ఎస్సీ, ఎస్టీ సోదరులు, నా బిసీ, మైనారిటీలు, నా అగ్రవర్ణ పేదలు అన్నది ప్రజా నాయకుడు జగన్ నినాదమని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో శ్రీలంక కాబోతుందంటూ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున తప్పుడు ఆరోపణలు చేస్తున్న చంద్రబాబు వాస్తవాలు చూడాలని, 53.3% అప్పు-గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రోడక్ట్ (డెబ్ట్-జిఎస్ డిపి) నిష్పత్తి తో పంజాబ్ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, 39.8% తో రెండవ స్థానంలో రాజస్థాన్, 38.8% తో మూడవ స్థానంలో వెస్ట్ బెంగాల్, 38.3% తో నాల్గవ స్థానంలో కేరళ రాష్ట్రాలు ఉన్నాయని గ్రహించాలని అన్నారు. చంద్రబాబు జాతీయ స్థాయి అబద్దాల కోరని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం త్వరలో జపాన్లో రోడ్ షో నిర్వహించనుందని అంతకు ముందు రాష్ట్రంలోని జపాన్ కు చెందిన పలు కంపెనీల సీఈవోలతో త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనుందని అన్నారు. శ్రీసిటీ వద్ద ప్రత్యేకంగా జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్ షిప్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో నిర్వహణకు ప్రణాళిక రూపొందుతోందని, ఏపీలో అవకాశాలపై అక్కడి పారిశ్రామిక, బ్యాంకింగ్ ప్రతినిధుల ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఒకే రోజు 1.02 లక్షల దిశ యాప్ రిజిస్ట్రేషన్లు చేయించి రికార్డు సృష్టించిన కృష్ణా జిల్లా పోలీసులకు అభినందనలు తెలియజేశారు. మహిళలకు రక్షణ కవచం లాంటి దిశ యాప్ ను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిందని, ప్రతి మహిళా తన మొబైల్ లో దిశ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు.

## డేటా అనలిటిక్స్ పై గీతంలో వర్క్‌షాప్

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :

ప్రఖ్యాత సంస్థ టైగర్ అనలిటిక్‌తో కలిసి గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ''డేటా అనలిటిక్స్''పై శనివారం ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించింది. కార్యక్రమానికి అనలిటిక్స్ కన్సల్టింగ్ గ్రూప్ సీనియర్ డైరక్టర్ తరుణ్ గోయాల్ ముఖ్యఅతిధిగా హజరై కృత్రిమ మేధ, అనలిటిక్స్‌లకు వివిధ రంగాలలో పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. పరిశ్రమలలో, సంస్థ సమాచార విశ్లేషణ, వినియోగానికి, చిక్కు సమస్యలను పరిష్కరించడానికి డేటా అనలిటిక్స్ ఏ విధంగా ఉపయోగపడుతోంది తెలియజేశారు. డేటా అనలిటిక్స్‌లో ఉపాది అవకాశాలను గూర్చి అంకితధర, అర్నాబ్, అసిమ్ విద్యార్థులకు వివరించారు. టైగర్ అనలిటిక్స్ నిపుణుడు బినాయ్ అరవిందాక్షణ్, గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరక్టర్ ప్రవీణ్ సైనాల్ తదితరులు పాల్గొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడానికి టైగర్ అనిలిటిక్స్ సంస్థ ఆసక్తి కనబరిచిందని గీతం కెరీర్ గైడెన్స్ సంటర్ డెరక్టర్ సి.ఎ. శ్రీరామ్ తెలిపారు.

### అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన

# బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భీమిలి ఎగువపేట 1,2 అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సిపిసీఆర్) చైర్ పర్సన్ కేసలి అప్పారావు,కమీషన్ మరో సభ్యుడు గొండు సీతారాంలు పరిశీలించారు ఇక్కడి పిల్లలకు అందు తున్న పౌష్టికా హారం, పప్పుదినుసులు, పాలు, కోడిగుడ్లు బరువు, నాణ్యతా ప్రమాణాలపై లబ్ధిదారుల నుండి ఫోన్ల ద్వారగాను, నేరుగాను ఆరా తీశారు, సంభందిత రికార్డులను పరిశీలించారు. అనంతరం అప్పారావు,సీతారాం లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాలల్లో అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసేందుకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా ఎన్నో నాణ్యత ప్రమాణాలతో కొల మానికంగా తీసుకొని భాద్యతాయుతంగా సరఫరా చేస్తున్నాయని అన్నారు,వీటిని నూటికి నూరుపాళ్లు పిల్లలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. లోపాలు లేకుండా పిల్లలకు అందజేయాల్సి గురుతర బాధ్యత సంభందిత అధికారులు సిబ్బందిపై ఉందని సూచించారు. లోపాలు తమ దృష్టికి వచ్చినట్లయితే బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తనదైన శైలిలో స్పందించి బాలల పక్షాన నిలవనుందని అన్నారు, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పిల్లల సమస్యలను సూక్ష్మ స్థాయిలో పరిశీలించి తగిన సలహాలు సూచనలు, సలహాలు అందించనున్నట్టు చెప్పారు. ఈ పర్యటనలో భీమిలి చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీదేవి,అంగన్వాడీ సూపర్ వైజర్లు రేఖావని, ప్రమీల, రాజ్యలక్ష్మి,రత్నం,ఇందిర తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్ర గాయకుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ గాయని వరాహ లక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు

# రాధకు ఘన సత్కారం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఉత్తరాంధ్ర గాయకుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ గాయని వరాహ లక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు బీ. రాధను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్, వి ఎం ఆర్ డి ఎ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ జి నిర్మల, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రా ఆర్టిస్ట్స్ డైరెక్టర్ సన్ మూర్తి, స్నేహాంజలి వ్యవస్థాపకుడు వి ఎన్ మూర్తి తదితరులు అతిథులుగా హాజరై ఘనంగా సత్కరించారు. శనివారం సాయంత్రం పబ్లిక్ లైబ్రరీ నిర్వ హించిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు హుషారైన గీతాలను ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఉత్తరాంధ్ర గాయకుల సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జామి శివ అప్పలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గాయనీగాయకులు తమ గాయకుల కుటుంబం నుంచి అరుదైన గౌరవం పొందిన సింహాచల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ రాధాను ఘనంగా సత్కరించారు.

# సైబర్ నేరాలపై ఎస్ఓఎస్ ఆవరణలో శిక్షణా కార్యక్రమం



భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : స్ఓఎస్ చిల్డ్రన్స్ బలోపేత కార్యక్రమం ద్వారా బాలల హక్కులు, సైబర్ నేరాలపై ఎస్ఓఎస్ ఆవరణలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి చైర్మన్ డా.కేసలి అప్పారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆన్లైన్ మోసాలకు, వీడియో గేమ్ లకు,మొబైల్ ఫోన్ లకు దూరంగాఉండాలని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే పిల్లలు భవిష్యత్ పై ప్రణాళికతో చదవాలని సూచించారు.ఎ.పి ఎస్ సి పిసిఆర్ మెంబర్ గొండు సీతారాం మాట్లాడుతూ 23సంవత్సరాలు వరకు ఎస్ఓఎస్ లో బాధ్యతతో సంరక్షించడం,వారి అభివృద్ధికి తోడ్పడడం గొప్ప విషయమనీ చెప్పారు.కుటుంబ బలోపేత లబ్ధిదారుల పిల్లలు 52 మంది8నుంచి 10 చదువుతున్న వారికి టేబ్ లు,బైజూస్ లెర్నింగ్ యాప్స్ ను ఇచ్చారు.

ఇంకా ఈ కార్యక్రమంలో

సిడిపిఓ-ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీదేవి,కె.రవీంద్ర,విలేజ్ డైరెక్టర్ చంద్రమౌళి,డైరెక్టర్ క్లస్టర్ మేనేజర్ దుర్గరాజు, వి.సత్యనారాయణ, రవీంద్ర, దివాకర్, ఎస్ఓఎస్ యాని మేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్తకు చేరిన వాణిజ్య సముదాయం

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం(విజయభాను న్యూస్) : స్థానిక మెయిన్ రోడ్డులో ఉన్న వాణిద్య సముదాయం బీచ్ రోడ్డులో ఉన్న పైలాన్ శిదిలావస్తకు చేరి పెచ్చులు రాలిపోయి ప్రజలు భయపడుతున్నా జీవిఎంసీ అధికారులు ఎందుకు స్పందించలేక పోతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు ప్రశ్నించారు స్థానిక కార్యాలయంలో గంటా నూకరాజు మాట్లాడుతూ. జీవిఎంసీ కి ఆదాయం వచ్చే భీమిలి మెయిన్ రోడ్డులో ఉన్న వాణిద్య సముదాయం శిదిలావస్తకు చేరిందని అధికారులు నిర్ధారిం చడంతో ఉన్నఫలంగా దుకాణాలను ఖాళీ చేయిం చారని అన్నారు. వాటి స్థానంలో నూతన సముదాయం నిర్మిస్తామని చెప్పిన అధికారులు ఎందుకు ఆవిధంగా చర్యలు చేపట్టలేక పోతున్నారని అన్నారు. కొత్త భవనాలు కట్టడం తరువాత సంగతి, శిదిలావస్తకు చేరిన దుకాణాలు పెచ్చులు రాలిపోతున్నా పడగొట్టక పోవడంతో స్థానికులను భయాందోలనకు గురిచేస్తున్నాయని అన్నారు. అదేవిధంగా బీచ్ రోడ్డులో భీమిలి చరిత్రను తెలియజేసే విధంగా 25 లక్షల రూపాయలతో నిర్మించిన పైలాన్ మరింత ప్రమాధకరంగా తయారయిందని గంటా నూకరాజు అన్నారు. పైలాన్ చుట్టుప్రక్కల వేసిన కాంక్రీటు దిమ్మలమీద పర్యాటకులు, స్థానికులు తీరిక సమయంలో సేదతీరుతారని అన్నారు. ఇలాంటి సమయంలో కాంక్రీటు పెచ్చులు పడటంతో ప్రజల ప్రాణాలకు ముప్పు వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. పైలాన్ పై భాగంలో మొక్కల రావడం వలన బీటలు వస్తున్నాయని, అందుకే వేరంగా శిదిలావస్తకు చేరిందని అన్నారు. అదేవిదంగా వాణిద్య సముదాయం కొత్తగా నిర్మించి దుకాణాల ఏర్పాటుకు ఇచ్చినట్లయితే జీవిఎంసీకి ఆదాయం వచ్చే అవకాశం ఉందని అన్నారు . పైలాన్ పెచ్చులు రాలిపోతున్నా, మెయిన్ రోడ్డులో ఉన్న దుకాణాలు ప్రమాద హెచ్చరికలు ఇస్తున్నా ఇంకా అధికారులు స్పందించకపోవడం దారుణమని అన్నారు. , భీమిలి జోన్ కి 3వ వార్డు కేంద్ర బిందువని, అధికార యంత్రాంగం అంతా ఈ వార్డులోనే ఉన్నా ఎందుకు అంత నిర్లక్షంగా అధికారులు వ్యవహారిస్తున్నారని గంటా నూకరాజు ప్రశ్నించారు.

### సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే

### (బియస్సీ - నర్సింగ్ డిగ్రీ అవార్డుల ప్రదానోత్సవం)




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలోని ప్రముఖ నర్సింగ్ విద్యాసంస్థ సెయింట్ లూక్స్ నర్సింగ్ కళాశాలల ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే (బియస్సీ - నర్సింగ్డిగ్రీ అవార్డుల ప్రదానోత్సవం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నగరంలోని సిరిపురంలో గల విఎంఆర్డిఏ చిల్డ్రన్స్ ఎరేనాలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ఛాన్సులర్ డా.పి. శ్యామ్ ప్రసాద్, గౌరవ అతిధులుగా కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.పి.మైధిలి, పినాకిల్ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్ ఇందిరా చెరుకూరి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.సత్యవల్లి హాజరైయ్యారు. ముఖ్య అతిధులు చేతుల మీదుగా సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యాసంస్థలలో ఈ ఏడాది బియస్సీ నర్సింగ్ పూర్తిచేసిన 150 మంది విద్యార్థినీ, విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికేట్లను అంద ేజేశారు. నర్సింగ్ విద్యలో ప్రతిభ కనబరచిన వారిని అతిధుల అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య రంగంలో నర్సింగ్ విద్యకు ఎంతో ప్రధాన్యత ఉందన్నారు. నర్సింగ్ వృత్తి ఎంతో సేవా దృక్కధం కలిగిన వృత్తి అని తెలిపారు. రోగికి వైద్యసేవలం దిండంలో వైద్యులతో పాటు నర్సుల పాత్ర కీలకమన్నారు. రోగిని కంటికి రెప్పలా కాపాడటంలో వారి పాత్ర వెలకట్టలేనిదన్నారు. నగరంలో వేల సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్ధులకు నర్సింగ్ విద్యలో శిక్షణను అంద జేస్తున్న సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యా సంస్థల కృషి ప్రశంస నీయమన్నారు. దేశ, విదేశాలలో నర్సింగ్ విద్యకు ఎంతో డిమాండ్ ఉందని త్వరగా మంచి ఉద్యోగం సంపాదించుకుని జీవితంలో స్థిర పడటానికి నర్సింగ్ విద్యమేలన్నారు. ఈ కార్యక్రమలో సెయింట్ లూక్స్ నర్సింగ్ కళాశాల సెక్రటరీ ఎం.ప్రీతమ్ లూక్స్, శ్రీమతి విజయా లూక్స్ కళాశాల ఛైర్ పర్సన్ ఎం.విజయా లూక్, కరస్పాండెంట్ వై.మమతా ప్రసాద్, ఆయా సంస్థల ఫైనాన్స్ డ్కెరెక్టర్ ఎం.షవిల్లా లూక్, అడ్మిని స్ట్రేషన్ డ్కెరెక్టర్ డి.షినీవిజయా, డీన్ ప్రొ.బి.డి.ఇ. న్కెటింగ్గేల్, ప్రిన్సిపాల్స్ ప్రొ.ఎం.ఝాన్సీ రూత్, ప్రొ.వై.అనూష తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామానికి ఇంటింటికి బీజేపీ కార్యక్రమం

### గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు



అల్లూరి జిల్లా. (విజయ భాను) పాడేరు. మండలం నక్కల పుట్టు గ్రామం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ గ్రామానికి ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్య క్రమం లో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ గిరిజన ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు కేంద్రమే ఇస్తుందని, వనభందు వికాస్ యోజన పథకం ధ్వారా అటవీ ఉత్పత్తులు సేకరించే గిరిజన ప్రజలకోసం 61.62 కోట్ల రూపాయలు కేంద్రం విడుదల చేసిందని,పాడేరు లో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ కి 75 శాతం నిధులు ఇచ్చి మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని స్థానిక గ్రామ ప్రజలకు వివరించారు,టీడీపీ వైసీపీ పార్టీల వల్ల గిరిజన ప్రాంతానికి జరిగిన అభవృద్ధి సూన్యం అన్నారు, ఒక్క అవకాశం బీజేపీ కి ఇవ్వాలనీ కోరారు.

ఈ కార్యక్రమం లో

బీజేపీ గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి కురుసా రాజారావు,రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణా, యువ మోర్చా జిల్లా ఉపాధ్య క్షులు పాంగి మత్స్య కొండ బాబు, జిల్లా ట్రేడ్స్ కన్వీనర్ వాడపల్లి అబ్బులు మరియు మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిగోరువానిపాలెం ప్రజలకు మహర్ధశ

### - జెడ్పీటీసీ నిధులుతో మంచినీటి బోరు

### - ఇచ్చిన మాట నేరవేర్చటములో ఎమ్మేల్యేకు సాటి ఎవ్వరులేరు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం పెదముసిడివాడ పంచాయతీ శివారు పచ్చి గోరువాని పాలెం గ్రామస్తులకు శనివారం ఉదయం జడ్పిటిసి నిధులు సుమారు మూడు లక్షల రూపాయల తో బోర్ ను సర్పంచ్ పల్లా నాగమణి అప్పారావు మరియు ఉప సర్పంచ్ అలమండ నారాయణరావు వేయించారు.పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ ప్రజా సంక్షేమ యాత్రలో భాగంగా పచ్చి గోరువాని పాలెం గ్రామంలో సందర్శించినప్పుడు ఆ గ్రామ ఉప సర్పంచ్ అలమండ నారాయణ రావు మా ఊరి గ్రామస్తులు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నరు అని ఎమ్మెల్యే అదీప్ రాజు కు, జడ్పిటిసి సభ్యులు పి ఎస్ రాజు కు తెలియజేయగా వెంటనే స్పందించి మీ గ్రామానికి జడ్పిటిసి నిధుల ద్వారా బోరును వేస్తామని హామీ ఇచ్చారు. ఆరోజు ఏదైతే హామీ ఇచ్చారు దానినీ అమలు చేసి స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదిప్ రాజ్ శభాష్ అనిపించుకున్నారు. పచ్చిగౌరువానిపాలెం గ్రామస్థుల ద్వారా ఎమ్మెల్యే అదీప్ రాజు కు, జడ్ పి టి సి. పి ఎస్ రాజుకు, ఎంపీపీ పై వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వైస్ సర్పంచ్ అలమండ నారాయణరావు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కోనేటి వీరలింగం,అగరపు మల్లేశ్వరావు,కోనేటి నగేష్, వడ్డాది నాగరాజు,బలిరెడ్డి అప్పలనాయుడు, బలిరెడ్డీ శ్రీను,నడింపల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఆవిష్కరణలతో నవీన ప్రపంచం

సెల్‌ఫోన్లతో సాంకేతిక విప్లవంలో దూసుకువెళ్తూ రిమోట్‌తో నడిచే కార్లను తయారుచేస్తూ అతి చిన్న శస్త్రచికిత్సలను చేసే రోబోలను సృష్టిస్తున్న మనిషి భవిష్యత్తులో మరింతగా కృత్రిమ మేధోసంపత్తి దిశగా అడుగులు వేయడం అనివార్య పరిణామమవుతుంది. అభివృద్ధి దిశలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో దేశ భవిష్యత్తును రూపొందించడంలో నేటి విద్యార్థుల పాత్ర గణనీయమైనది. సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశాన్ని అగ్రగామిగా ఉంచడంలో కీలకమవుతారు. మనిషి ఆలోచనలతో తన వలెనే ఆలోచించే మిషిన్లను తయారుచేస్తున్నాడు.

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి, విస్తరణలో కొత్త ఆవిష్కరణలు అతి ముఖ్యమైనవి. ఈ ఆవిష్కరణలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తే మరిన్ని సత్ఫలితాలు సాధించవచ్చు. అనేక రకాల పరిశోధనలు, ప్రభుత్వాలు అవకాశాలను సృష్టించడం, సరైన గుర్తింపును కల్పించడం వల్లనే కృత్రిమ మేధస్సు అభివృద్ధి చెందింది. ప్రస్తుతం మహానగరాలు, నగరాలను దాటి గ్రామీణ ప్రజలు కూడా కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం ఫలితాలను చూస్తున్నారు. ఇదిప్పుడు చిన్న, పెద్ద వ్యత్యాసం లేకుండా అన్ని రంగాల్లోనూ విస్తరిస్తున్నది. హెూటళ్లలో, రెస్టారెంట్లలో, ట్రాఫిక్ నియంత్రణలో, నిఘా పర్యవేక్షణలో వీటి ఉనికి నానాటికీ పెరిగిపోతున్నది. శాస్త్ర, సాంకేతికతల సహాయంతో ప్రపంచాన్నే గుప్పిట్లోకి తెచ్చిన శాస్త్రవేత్తల ఆవిష్కరణలు ప్రస్తుతం మానవ మేధస్సుకే సవాల్ చేసే స్థాయికి ఎదుగుతున్నాయనడంలో అతిశయోక్తి లేదేమో. సృష్టికి ప్రతిసృష్టి చేస్తూ కాలాన్ని శాసిస్తూ విప్లవాత్మకమైన మార్పులకు కృత్రిమ మేధస్సు దారితీస్తున్నది.

దేశ యువతరం నూతన ఒరవడితో ఎన్నో రకాలైన నూత్న యాప్స్‌ను సృష్టిస్తున్న కాలమిది. ఈ శాస్త్ర సాంకేతిక అభివృద్ధి దేశ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం దేశ యువత సాంకేతిక విజ్ఞానంలో పదును పెడుతూ దేశంలో పేరుకుపోయిన ఎన్నో సమస్యలకు పరిష్కారమార్గాలను అన్వేషిస్తున్నది. విజయపథంలో సాగుతున్నది. సమస్యలకు నూతన పరిష్కారాలను అన్వేషించగల అసాధారణ సామర్థ్యం మన సొంతం. నూతన పోకడలకు తగ్గట్లుగా ఆలోచనాసరళికి పదును పెడుతూ అసాధ్యం అనిపించేటువంటి నిర్ణయాలను ఎలా తీసుకోవాలనేది మన చేతుల్లోనే ఉంది. ఆలోచనాసరళి మనకు సమస్యలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలను, సమస్యలను పరిష్కారం చేసే పద్ధతులను సూచిస్తుంది.

కరోనా కారణంగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న సూక్ష్మ, స్థూల, మధ్యతరగతి పరిశ్రమ వర్గాలకు ఆత్మ నిర్భర్ భారత్ విశ్వాసాన్ని కల్పిస్తుంది. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా అందిస్తున్న రుణాలు మైక్రో, స్మాల్ అండ్ మీడియం పరిశ్రమలకు ఎంతో మేలు చేస్తాయి. ఇలాంటి ప్రోత్సాహకాలతో మరిన్ని పరిశ్రమలు మరింతగా వెలుగులో కి రావడానికి అవకాశం ఉంటుంది. పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళాత్మక రంగాలలో మేధో ఆవిష్కరణలకు మేధో సంపత్తి హక్కులు (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్- ఐపీఆర్) కీలకం. దీనివల్ల తమ సృష్టిపై ఆవిష్కర్తలకు కొన్ని ప్రత్యేక హక్కులుంటాయి. తద్వారా ఆవిష్కర్తలకు వారి పెట్టుబడుల నుంచి సహేతుకమైన రాబడి పొందే అవకాశాలు లభిస్తాయి.

పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళాత్మక రంగాలలో మేధో ఆవిష్కరణలకు మేధో సంపత్తి హక్కులు (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్- ఐపీఆర్) కీలకం. దీనివల్ల తమ సృష్టిపై ఆవిష్కర్తలకు కొన్ని ప్రత్యేక హక్కులుంటాయి. తద్వారా ఆవిష్కర్తలకు వారి పెట్టుబడుల నుంచి సహేతుకమైన రాబడి పొందే అవకాశాలు లభిస్తాయి.

సమాజ ప్రయోజనాల కోసం సృజనాత్మక కార్యకలాపాలను ప్రోత్సహించడంలో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఎంతగానో దోహదపడతాయి. పేటెంట్ హెూల్డర్ అనుమతి లేకుండా ఆవిష్కరణను వాణిజ్యపరంగా ఇతరులు కాపీ చేయడం కానీ, దొంగిలించడం కానీ చేయకుండా ఆవిష్కర్తకు హక్కు లభిస్తుంది. పేటెంట్ ఒక శక్తిమంతమైన వ్యాపార సాధనం. కొత్త ఉత్పత్తి లేదా ప్రక్రియపై ప్రత్యేకతను పొందటానికి, బలమైన మార్కెట్ స్థితిని అభివృద్ధి చేయడానికి, లైసెన్సింగ్ ద్వారా అదనపు ఆదాయాన్ని సంపాదించడానికి ఆవిష్కర్తలను అనుమతిస్తుంది.

# యువత చెడుదారులకు మాదకద్రవ్యాలే కారణం

## - మాదక ద్రవ్యాల బారిన పడకుండా యువతకు అవగాహనా ర్యాలీ




విశాఖపట్నం (విజయభాను న్యూస్): శనివారం సాయంత్రం బీచ్ రోడ్ లో ఉన్న వైఎంసీఏ వద్ద భారతీయ జనతా యువమోర్చా మరియు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల బారిన పడకుండా యువతకు అవగాహనా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాతరాజ్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గతంలో ఈ విష సంస్కృతి లేదని అన్నారు. ఈ మధ్యన విచ్చలవిడిగా మత్తు మందులకు బానిసలవుతున్నారని, అదేవిధంగా మందుల షాపులలో దొరికే వైద్యానికి అవసరమయ్యే మందులను కూడా మత్తుపదార్థాలుగా వినియోగిస్తున్నారని అన్నారు. వ్యసనాలకు అలవాటు పడే పిల్లల యొక్క పరిస్థితిని వారియొక్క తల్లిదండ్రులు గమనించాలని, పిల్లలు ఎప్పుడు ఎం చేస్తున్నారో వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే వాటిని పరిశీలించి తక్షణమే వారిని సరైన దారిలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుందని, అదేవిధంగా మెడికల్ షాపుల యజమానులు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎవరికీ ఎటువంటి మందులను అమ్మకూడదని, ఎందుకంటే వారికి కూడా పిల్లలు ఉంటారు కాబట్టి భవిషత్ తరాలను కాపాడాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మాదక ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టాలని డిమాండ్ చేసారు.

బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కాళ్ళ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తుమందులకు బానిసలై వారి ఆరోగ్యాలను, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఈ అలవాట్లు ఒకరి నుండి మరొకరికి ముఖ్యంగా కళాశాలల్లో చదివే యువతీ యువకులు పెడదారి పడుతూ వ్యసనాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ విధమైన మత్తు పదార్థాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యి యువత జీవితాలను నాశనం చేస్తుందని, తక్షణమే తగిన చర్యలను చేపట్టి మత్తు మందుల వినియోగాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అరకు జిల్లా ఇంచార్జి వత్సవాయి రోహిణి, మహిళా మోర్చా విజయనగరం జిల్లా ఇంచార్జి తలాడ గిరిజ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోని నాగరాజు, దోరేపల్లి దిలీప్ నాయుడు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నీలి సుబ్బలక్ష్మి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా ప్రసాద్, రవి కుమార్ మరియు అధిక సంఖ్యలో యువమోర్చా మరియు మహిళా మోర్చా నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పడమే సీబీఐ దత్తపుత్రుడికి తెలిసిన విద్య : నాదెండ్ల మనోహర్



అమరావతి: నోటికొచ్చిన అబద్ధాలు చెప్పడమే సీబీఐ దత్తపుత్రుడైన సీఎం జగన్‌కు తెలిసిన విద్య అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ధ్వజమెత్తారు. గడప గడపలో వైకాపా ఎమ్మెల్యేలు ప్రజల చేత ఛీత్కారాలు ఎదుర్కొంటున్న విషయం తెలిసి.. పరిపాలన చేతగాని జగన్‌లో ఆందోళన మొదలైందని ఓ ప్రకటనలో విమర్శించారు.

**అడిగితే కక్ష సాధింపులా?**

"పాదయాత్రలో ముద్దులు పెడుతూ నోటికొచ్చిన హామీలు గుప్పించారు. మేనిఫెస్టోలో చెప్పిన వాటి గురించి అడిగితే కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు. ఇప్పుడేమో 95 శాతం హామీలు నెరవేర్చాను అని మరో పెద్ద అబద్ధం చెప్పారు. రాష్ట్రంలో మత్స్యకార భరోసాకు అర్హత ఉన్న కుటుంబాల్ని పథకానికి ఎందుకు దూరం చేశారో చెప్పాలి. 2021లో లక్షా 19వేల మందికి ఇస్తున్నామని చెప్పి.. 2022లో ఆ సంఖ్య లక్షా 8 వేలకు తగ్గించిన మాట వాస్తవం కాదా? జీవో 217 ద్వారా మత్స్యకారులను చేపల చెరువులకు ఎందుకు దూరం పెట్టాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలి.

**మద్య నిషేధం ఎక్కడా?**

మహాదాత మల్లాడి సత్యలింగం పేరు పలికే అర్హత సీబీఐ దత్తపుత్రుడికి ఉందా? ఆయన దానం చేసిన ఆస్తులను, భూములను వైకాపా వాళ్లు కబ్జాలు చేస్తున్న విషయం జగన్ రెడ్డికి తెలియదా? వైకాపా మేనిఫెస్టోలో చెప్పిన మద్య నిషేధం ఎక్కడ అమలవుతుందో చెప్పాలి. ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ అని నిరుద్యోగ యువతను మభ్యపెట్టారు. ఈ మూడేళ్లలో ఇచ్చింది ఒక క్యాలెండర్... అదీ అరకొర ఉద్యోగాలు. ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి పాత పింఛను విధానం తీసుకొస్తామని మాట తప్పారు. అవగాహన లేక ఆ హామీ ఇచ్చామని సకల శాఖల మంత్రితో చెప్పించి మోసం చేసిన విషయాన్ని ఒప్పుకొన్నారు. ఆత్మహత్య చేసుకొన్న రైతులు, కౌలు రైతుల కుటుంబాలకు రూ.7 లక్షలు ఇస్తామని చెప్పి.. వాటిని ఎగ్గొట్టే పనిలో ఉన్నారు.

## కవి సమయం

### దేవుని గుడిలో దివ్వేలు

కర్షకుడా - కర్షకుడా ఏకంకండి
ఏకమై యీ దేశాన్ని పాలించండి ॥కర్ష॥
పగలనక - రాత్రనక - ఎండనక - వాననక,
కొండలు - గుట్టలు పిండిగజేసి
బీడులు గాడులు ఏకం చేసి
సాగును సేసా ఓరన్నా
నాగలి పట్టే రైతన్న ॥కర్ష॥
నీరక్తపు బిందువులే, చెమటగా మారింది
ఆవిరైపోయింది - వర్షములా కురిసింది
బీటులైన భూమిన్నైన, వాడిపోయే సెల్లన్నైన
వర్షాలు కురిసినావి, వరిసేళ్లు పండినాయి
భూమాత మనపైన కరుణించింది
ధనలక్ష్మి మన యింట వెలిసిల్లింది
పండుగలు వచ్చినాయి - బంధువులు వచ్చినారు
కొడుకులు కోడళ్లతోనూ - కూతుళ్ల అల్లుళ్లతోను
పిల్లా పాపలతోను చక్కనైన ఇల్లాలితో
హాయి హాయి గున్నావు ఓరన్నా- నీ స్వేచ్ఛకు
ఎదురులేదు రైతన్నా ॥కర్ష॥
వీధి వీధి జానపదలు - హరికథలు- బుర్రకథలు
సాములు గరిడీలు - బాజాలు భజంత్రీలు
ఇంటింటను శుభం పలుకు బసవుని మెడలో గంటలు
ప్రకృతిమాత నిలయమైన చల్లన్నైన పల్లెటూళ్లు
దేశానికి తిండిపెట్టే త్యాగధనులు రైతన్నలు
దేశమంతా వెలుగునిచ్చే దేవుని గుడిలో దివ్వేలు
రైతన్నలు దేవుని గుడిలో దివ్వేలు ॥కర్ష॥

...కవితా రచన
కొయ్యి హరిహరరెడ్డి


## పంచాంగం

| మాసం : వైశాఖ; తిథి: చతుర్ధశి ప.11.56; స్వాతి ప.3.11; రా.వ.8.32ల 10.03. | ఆదివారం 15-05-2022 |
|---|---|

a **మేషం** : ఊహించని సంఘటనలు జరుగును. ఆప్తిమిత్రులతో విరోధాలు, ప్రయాణాలయందు ఇక్కట్లు, ఆరోగ్యవిషయమై జాగ్రత్త అవసరం. ఔషధ సేవనం చేస్తారు. b **వృషభం** : చేయి వృత్తి వ్యాపారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్యం బాగుండును. కొంత ఉపశాంతి కలుగుతుంది. ఆర్థిక సమస్యలు పరిష్కారమవుతాయి. లావాదేవీలు అనుకూలించును. బంధుమిత్రులతో ఇష్టాగోష్ఠి. **మిథునం** : నూతన వ్యవహారాలు లభిస్తాయి. క్లిష్ట సమస్యలనుంచి పరిష్కారం కలుగును. నూతన పరిచయాలు పెరుగును. ఆదాయం బాగుంటుంది. స్పెక్యులేషన్ అనుకూలం, తీర్థయాత్రలు చేయిదురు. d **కర్కాటకం** : కట్టడాల అక్రమాల నిర్మాణంలో సమస్యలను ఎదుర్కొంటారు. నోరు అదుపులో ఉంచుకోవడం శ్రేయస్కరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగుతాయి. సినిమా, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. విందులలో పరిమితి పాటించండి. e **సింహం** : కొన్ని విలువైన వస్తువులు అనుకోకుండా కొనుగోలు చేస్తారు. సతీసమేతంగా ఒక పుణ్య క్షేత్రాన్ని సందర్శిస్తారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగంలో వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. పాత మిత్రుల కలయిక సంతృప్తి నిస్తుంది. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారులకు లాభదాయకం. f **కన్య** : బంధువుల ఆకస్మిక రాక ఇబ్బందిని కలిగిస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు ఫలిస్తాయి. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. రాజకీయాలలో వారు ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదుర్కొంటారు. g **తుల** : ఎటువంటి సమస్యలనైనా ధీటుగా ఎదుర్కొంటారు. స్త్రీల వాక్ చాతుర్యంనకు, తెలివితేటలకు మంచి గుర్తింపు, రాణంపు లభిస్తుంది. శత్రువులు మిత్రులుగా మారుతారు. ప్రతిపనిలోను ఎదుటి వారిని గమనించి నిర్ణయాలు తీసుకోండి శుభం చేకూరుతుంది. మీ చిన్నారుల కోసం నూతన పథకాలు వేసి జయం పొంద గలుగుతారు. h **వృశ్చికం** : స్త్రీలు విందు, వినోదాలలో చురుకుగా వ్యవ హరించి పలువురిని ఆకట్టుకుంటారు. ఇతరులకు వాహనం ఇవ్వడం వల్ల ఇబ్బం దులు ఎదుర్కోక తప్పదు. సోదరీ సోదరులతో ఏకీభవించలేకపోతారు. i **ధనుస్సు** : సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఖర్చులు అదుపు కోకపోగా మరింత ధనవ్యయం అవుతుంది. ప్రయాణాలలో నూతన వ్యక్తుల పరిచయం మీ కెంతో సంతృప్తినిస్తుంది. మిత్రులపై ఉంచిన నమ్మకం వమ్ము అయ్యే ఆస్కారం ఉంది. దంపతుల మధ్య అవగాహనా లోపం. j **మకరం** : పెంపుడు జంతువుల గురించి ఆందోళన చెందుతారు. స్త్రీలకు అలంకరణలు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. భాగస్వామిక వ్యాపారాల నుంచి విడిపోవాలనే ఆలోచన స్ఫురిస్తుంది. అందరితో కలిసి విందులు, వినోదాలలో పాల్గొంటారు. దూర ప్రయాణాలలో వస్తువులపట్ల మెళుకువ, ఏకాగ్రత అవసరం. k **కుంభం** : ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు తాత్కాలికమేనని గమనించి శ్రమించండి అనుకున్నది సాధిస్తారు. ముఖ్యుల రాకపోకలు, ఊహించని ఖర్చులు ఎదుర్కోక తప్పదు. వివాహ, రుణ యత్నాలు అనుకూలించగలవు. L **మీనం** :వ్యాపార లావాదేవీలు అనుకూలత. ఆర్థి కంగా బాగుంటుంది. పనులయందు కొన్ని ఇబ్బందులుండును. అధికారులు వత్తిడి, శతృమూలకంగా భయాందోళన, కుటుంబ వ్యక్తులతో విరోధం, దుబారా ఖర్చులు, అకాల భోజనం, నిద్ర ఇబ్బంది కలుగును.

# గోమాతకు వందనం

## సంకీర్తన



ఆవు పాలలోని వివిధ గుణాల కారణంగా ఆవు పాలను అమృతం అని చెప్పబడింది. ఆవుపాలు ఔషదాలలో ఘటకాంశంగా నిలచింది. ప్రతిరోజు మన ఆహారంలో పాల ఉత్పత్తులైన పెరుగు, వెన్న, నెయ్యి మొదలగునవి వాడబడతాయి. ఇతర ప్రాణుల మలాన్ని అశుద్ధంగా చెప్పబడినా, ఆవు పేడ మాత్రం ఎంతో శుభకరమైనదిగా చెప్పబడింది. సైన్స్ ఈ విషయాన్ని అంగీకరిస్తూ ఆవు పేడ చెడువాసన లేనిదేకాక అనుకూల శక్తిని వెల్ల డిస్తుందని అని చెప్పడం జరిగింది. మొక్కలకు మరియు చెట్లకు ఆవుపేడ మంచి ఎరువుగా ఉపయోగపడుతుంది. ఔషధాలలో ఆవు మూత్రం ఎంతో వైభవాన్ని కలిగివుంది. పూజల్లో సైతం ఆవు మూత్రాన్ని ఉపయోగించడం జరుగుతుంది. గొప్ప ఔషధ గుణాలు కలిగిన గోరోజనము ఆవు నుదుటి భాగంలో ఓ సంచి లాంటి దానిలో ఉంటుంది. గోరో జనము ఆయుర్వేదం సూచించే ఓ గొప్పదైన ఔషదం. ఇన్నీ ప్రయోజనాలతో కూడిన, ఎంతో ఉపయోగాత్మకమైన ఆవుకు గోమాత అనే పేరు సార్థకమైనదే.

**పవిత్రతకు చిహ్నం:**

భారతీయులు ఆవును గోమాత అని పిలుస్తారు. గోవు పవిత్రతకు మరియు శుభానికి చిహ్నం. గోవు యొక్క పాలు, మూత్రము మరియు పేడ ఎంతో పవిత్రమైనది. ఆవును దర్శించి రోజులోని పనులు ప్రారంభించదం ఎంతో శుభశకునంగా భావించబడింది. శ్రీ కృష్ణ పరమాత్మ గోపాలకుడిగా వ్యవహరించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇన్నీ ప్రయోజనాలతో కూడిన, ఎంతో ఉపయోగాత్మకమైన ఆవుకు గోమాత అనే పేరు సార్థకమైనదే.

**అందరికీ ఆప్తమిత్రుడు:**

మానవ జాతికి ఆప్తమిత్రుడు ఆవు. హజరత్ మహ్మద్ ఆవు పాలలో రసాయనం, ఆవు నెయ్యిలో అమృతముందని, దాని మాంసం తింటే రోగిస్టులవుతారని హెచ్చరించాడు. ఏసుక్రీస్తు ఒక ఎద్దును వధిస్తే ఒక మనిషిని చంపినట్లుగా భావించాలన్నాడు. గాంధీజీ గోరక్షణ స్వరాజ్య ప్రాప్తి కంటే ప్రముఖమైనదిగా పేర్కొన్నారు. గోసంతతిని కాపాడితే ఈశ్వరుడు సృష్టించిన ప్రాణకోటిని రక్షించినట్టే.. స్వామి దయానంద సరస్వతి గోకరుణా నిధిలో ఒక ఆవు తన జీవన కాలంలో లక్షల మందికి పైగా ఒక పూట భోజనాన్ని సమకూర్చగలదు అని వాఖ్యానించారు. రుగ్వేదం ఆవును అఘన్యా అని.. గోవు ఎవరికీ సాటి లేనిదని యజుర్వేదం.. ఆవు సంపదలకు పుట్టినిల్లని అధర్వణ వేదం వర్ణించాయి. అమృతం సేవిస్తున్నప్పుడు బ్రహ్మ నోటి నుంచి కారుతున్న నురుగ ద్వారా ఆవులు జన్మించాయని, ఆవుల పాలతో సముద్రం ఉద్భవించింది. సముద్ర మధనం జరిగినప్పుడు కామధేనువు అవతరించింది.బ్రహ్మపురాణంలో వ్యాస భగవానుడు సమస్త గోవులు విష్ణు స్వరూపం, అన్ని అవయాలలో భగవానుడైన కేశవుడు విరాజమానుడై ఉన్నాడు. ఆవు ముఖంలో నాలుగు వేదాలు నిక్షిప్తమై ఉన్నాయని పద్మ పురాణం చెప్పింది. సమస్త వేదాలు ఆనందంతో గోవులను స్తుతిస్తాయి. ఆవు పాలను తాగిన శ్రీకృష్ణుడు జ్ఞానాన్ని పెంచుకుని లోకాలను ఉద్ధరించడానికి గీతా జ్ఞానాన్ని ప్రబోధించాడు. శ్రీకృష్ణుడు ప్రత్యక్షం కావాలంటే ఆయనకు ఇష్టమైన గోవులను పూజిస్తే చాలు. కృష్ణ భగవానునికి మరోపేరు గోపాలుడు అంటారు.గోప బాలురతో కూడిన గోవర్ధన పర్వతాన్ని ఎత్తి ఇంద్రుని ప్రకోపం నుంచి గోవులను, సమాజాన్ని రక్షించాడు. బోళా శంకరుని వాహనం నంది. రుషభ దేవుని చిహ్నం ఎద్దు. శివ మందిరాలలో నంది ప్రతిష్ఠితమై ఉంటుంది. గోస్వామి తులసీదాసు ధర్మార్థ కామ మోక్షాల ఫలాలు ఆవుయొక్క నాలుగు పొదుగు స్థానాలలో నిక్షిప్తమై ఉన్నాయని అభివర్ణించారు. సంత్‌నామ దేవుడు ఢిల్లీ పాదుషా కోరిక మేరకు మృతిచెందిన గోవును బతికించి అందరిని అబ్బురపరిచారు. సిక్కుల పదవ గురువు గోవిందసింహుడు చండీదివార్‌లో గోరక్షణ కోసం దుర్గాభవాని నుంచి దీవెనలు పొందారు. హిందువులు గోపూజ జరిపితే పారశీకులు ఆంబోతును ఆరాధిస్తారు. అక్కడి ప్రాచీన నాణేలపై, పిరమిడ్లపై ఎద్దుల చిత్రాలను చిత్రించేవారు. జైనుల ఆగమాలలో గోవు స్వర్గంలో ఉండదగినదని, దానిని సంహరించతగదని జైనులు పేర్కొన్నారు. భగవాన్ మహావీరుడు గోవులను కాపాడకుండా మానవులను రక్షించడంలో అర్థం లేదన్నారు.

**ఆవు పాలలో ఎన్నో గుణాలు**

ఆవు వెన్నెముకలో సూర్యకేతు నాడి ఉంటుంది. ఈ నాడి సూర్యుని ప్రకాశంతో మరింత ఇనుమడిస్తుంది. ఈ నాడి చేతన పొందిన క్షణంలో పచ్చని ద్రవాన్ని వదిలిస్తుంది. అందుకే ఆవు పాలు పచ్చగా ఉంటాయి. విషాన్ని హరించే శక్తి ఆ పాలకు ఉంటుంది. ఆవు నెయ్యి, బియ్యం రెండు కలిపి వేడి చేస్తే శక్తివంతమైన గ్యాస్‌లు, ఇథలిన్ ఆక్సైడ్, ప్రొపలీన్ ఆక్సైడ్ ఉత్పన్న మవుతాయి. ఈ ఆక్సైడ్‌లు జీవన రక్షణగా ఉపయోగపడతాయి. కృతిమ వర్షాన్ని కురిపించడం కోసం ప్రొపలీన్ ఆక్సైడ్ ఆధారం అని విజ్ఞానవేత్తలు సూచించారు.

...సశేషం

# ఏపీ సీఎం జగన్ ఒక రాజ్యాంగ ద్రోహి

- నవరత్నాల పేరుతో గారడి మాటలు, మోసపూరిత హామీలు
- రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారు
- జనసేనాపార్టీ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి టీ శివశంకర్




విశాఖపట్నం (విజయభాను న్యూస్): జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని రాష్ట్ర ద్రోహి, దేశద్రోహి అని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ సంభోదించడాన్ని ఈయన ఖండించారు. డా బాబా సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన తన రాజ్యాంగాన్ని ప్రక్కన పెట్టి వారి సొంత రాజ్యాంగాన్ని అమలు పరుస్తున్న వై.ఎస్. జగనే రాజ్యాంగ ద్రోహి అని ఆయన అన్నారు.

నవ రత్నాలని గారిఢి మాటలు, మోసపూరితమాటలు ప్రజలను ఎక్కువ కాలం మోసం చేయలేదన్నారు. ఈయన ప్రజల్లోకి వచ్చినప్పుడు ఎవరో ఇచ్చిన స్క్రిప్టుని చదవడం తప్ప, ప్రజల సమస్యలపై అవగాహన లేదు. రాజ్యాంగబద్ధమైన పదవిలో వుంటూ ప్రతిపక్షాలను, మీడియాను గౌరవించడం తెలియకపోవడం దౌర్భాగ్యం అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాన్ ప్రారంభించిన కౌలు రైతుల సహాయ కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేక జనసేన పార్టీపై విమర్శలు చేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజలపై అధిక ధరలు, పన్నులు, విద్యుత్ చార్జీలు అధికంగా మోపి ప్రజలను చాలా ఇబ్బందికి గురిచేస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న రోజులలో ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మరో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. పార్టీని ద్రోహం పార్టీగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎందుకంటే వై.ఎస్.ఆర్. పార్టీలో వున్న యువజనులను మోసం చేశారు. సామాన్యులను మోసం చేశారు.

రైతులను మోసం చేశారు. కాబట్టి ఈ పార్టీని ద్రోహం పార్టీగా ఆయన అభివర్ణించారు. ఈ ప్రభుత్వం తలపెట్టిన గడప, గడపకు అన్న కార్యక్రమంలో రాష్ట్రంలో వున్న నిరుద్యోగులు తమ ఉద్యోగాలకోసం నిలదీస్తున్నారని, అలాగే మహిళలు అధిక ధరలపై తిరుగుబాటు చేస్తున్నారని, ఉద్యోగులు సి.పి.ఎస్. రద్దుపై ఇంటికి వచ్చిన ఈ ఎమ్.ఎల్.ఎ.లను, వాలంటీర్లను తరిమి కొడుతున్నారని ఆయన విమర్శించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, ఇప్పుడు ప్రజల వద్దకు వస్తున్న పార్టీ ఎమ్.ఎల్.ఎ.లను, మంత్రులను ప్రజలు చీదరించు కోవడాన్ని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి.ఎస్.ఇ. సభ్యులు కోన తాతారావు, అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు, నగర ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జ్ పసుపులేటి ఉషాకిరణ్, రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు పాల్గొన్నారు.

# కంపరస్ & కంట్రోల్ అక్రమ లాకౌట్ ఎత్తివేయాలి

## కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

### - గాంధీ విగ్రహం వద్ద ధర్నా



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కంప్రెసర్ & కంట్రోల్ అక్రమ లాకౌట్ ఎత్తివేయాలని, కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు బోనస్, జీతాలు ఇవ్వాలని, నిలుపుదల చేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఆటోనగర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ధర్నా జరిగింది. గాజు ఆటోనగర్, పెందుర్తి ఆటోనగర్, ఎస్ బి సి డాక్యర్డ్ ఐఎస్ రాంబిల్లి డాక్ యార్డ్ ప్రాంతాల్లో సుమారు 100 మందికి పైనగా కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి కేంద్ర ప్రభుత్వ జీవో ప్రకారం జీతాలు ఇవ్వాలి. కాని సురేష్ రాష్ట్ర ప్రభుత్వం జీవో ప్రకారం జీతాలు కొంత మేరకు జనిస్తున్నారు. సెలవులు, ఓటి, సగంమందికి పిఎఫ్, ఇఎస్ఐ లాబాలకు అనుగుణంగా బోనస్ ఇవ్వటం లేదు. జీతాలు పెంచడడం లేదు. చాలాసార్లు అడిగాము. సురేష్ గారు హీనంగా చూస్తున్నారు. అందుకనే యూనియను పెట్టుకున్నాము. కార్మికులందరూ ఐక్యంగా వున్నాము. గాజువాక ఆటో నగర్ పరిశ్రమ నడుస్తుండగానే 5గురు కార్మికులను ఏ కారణం చెప్పకుండా తొలగించారు. ఈ నెల 2వ తేదీ నుండి నిలుపుదల చేయడం జరిగింది. ఉగాదికి బోనస్ ఇవ్వడం, జీతాలు పెంచడం ప్రతి సం?రం ఉగాది కీ ఇచ్చేవారు, కానీ ఈ సంవత్సరం ఇప్పటి వరకు బోనస్ ఇవ్వలేదు. జీతాలు పెంచలేదు. కనీసం యజమాని (సురేష్) చర్చలు కూడా చేయకుండా కంపెనీకి రాకుండా వ్యవహరిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలకు తెగించి డ్యూటీలు చేసారు. అయినా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుంది. ఏప్రిల్ 2వ తేదీన ఉగాది అయ్యింది. ఆ రోజు బోనస్ ఇస్తామని చెప్పారు. తరువాత వారం రోజులు వాయిదా వేస్తారు. తరువాత కార్మికులందరం అనగడం వలన ఏప్రిల్ 30వ తేదీ లోపు బోనస్ ఇస్తామని చెప్పి యాజమాని సురేష్ గారు మాట ఇచ్చారు. అమలు చేయలేదు. కాని పెందుర్తి ఆటో నగర్లో ఉన్న సగం పని అయిన వస్తువులను రాత్రికి, రాత్రి వేరే ప్రాంతానికి తరలించారు.

బోనస్ ఇవ్వండని అడిగినందుకు కార్మికులపై కక్ష కట్టి వ్యవహటస్తున్నారు. ఇప్పటికైన లేబర్ కమీషనర్, జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని నిలుపుదల చేసిన కార్మికులను విధులోనికి తీసుకోనేలా చేయాలని, వెంటనే బోనస్ ఇవ్వాలని, జీతాలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి బి జగన్ పెందుర్తి జోన్ అధ్యక్షులు శంకర్రావు నాయకులు బి రమణి అప్పల్ నాయుడు కంట్రోల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సెక్రటరీ దేవుడు వేణు ప్రదీప్ అప్పారావు మురళి సంజయ్ ప్రకాష్ మురళి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# 15 నుంచి శ్రీకాకుళం ఎఫ్.ఎం. కేంద్రం ద్వారా విశాఖపట్నం రెయిన్ బో ప్రసారాలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఎఫ్.ఎం. రెయిన్ బో ప్రసారాలు ఇక నుంచి శ్రీకాకుళం కేంద్రం ద్వారా ప్రసారమవుతాయని స్థానిక ఆకాశవాణి కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (డీడీజీ) సి. సుబ్బారావు, ప్రోగ్రాం హెడ్. కెవీ రావు తెలియజేశారు. ఈనెల 15వ తేదీ ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి విశాఖపట్నం ఎఫ్.ఎం. రెయిన్ బో ప్రసారాలు శ్రీకాకుళం కేంద్రం నుంచి మొదలవుతాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాకుళం కేంద్రం ఇంత వరకు విజయవాడ ప్రసారాలు అందిస్తోందని వారు తెలి పారు. శ్రోతలకు పూర్తి స్థాయి ప్రసారాలు ప్రసారాలు అందించేందుకు వీలుగా విశాఖపట్నం ఎఫ్.ఎం. రెయిన్ బో కేంద్రం నుంచి వెలువడే కార్యక్రమాలను 15వ తేదీ నుంచి శ్రీకాకుళం ప్రాంతానికి అందుబాటులోకి తెచ్చినట్లు వారు చెప్పారు. ఎఫ్.ఎం. బ్యాండ్ 102.7 మెగా హెట్స్ పై శ్రీకాకుళం శ్రోతలు కార్యక్రమాలు వినవచ్చని పేర్కొన్నారు. విశాఖపట్నం ఎఫ్ఎం రెయిన్ బో గడిచిన పదిహేనేళ్లుగా సేవలు అందిస్తున్నాయని తెలిపారు. విభిన్న కార్యక్రమాలతో అలరిస్తున్న102 ఎఫ్.ఎం. సేవల పరిధి ఇక నుంచి మరింత విస్తరించనున్నదని డీడీజీ సి. సుబ్బారావు, ప్రోగ్రాం హెడ్ కేవీ రావు వివరించారు.

# ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షిస్తున్న జడ్పీటీసీ దీసరి గంగరాజు



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ ఎగువశోభ గ్రామంలో పర్యటించి ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షిస్తున్న జడ్పీటీసీ దీసరి.గంగరాజు, ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం దేశ స్థాయిలో 2004 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో వామపక్షాలు సిపిఎం 64 సీట్లాతో మంత్రి వర్గంలో చేరకుండా బయట నుండి మద్దతు ఇచ్చి పార్లమెంట్ లో ప్రజలకు ఉపాయోగపడే చట్టాలు చెయ్యాలని డిమాండ్,

1)మహత్మగాంధి జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం చేయాలని

2)ఫారెస్ట్ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని

3)సమాచార చట్టం చేయాలని

సిపిఎం వామపక్షాలు

మరియు ప్రజల పోరాట పలితంగా తెచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేసి ఎత్తి వెయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నారు.

ఒక్క కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలని

కనీసం కూలీ వేతనాలు 600 రూపాయలు ఇవ్వాలని

రెండు పూటలు పని విరమించుకోవాలని డిమాండ్ లతో అందుకే ఉపాధి హామీ పనులు వేకువ జామున వెళ్లి ఒక్క పూట పని చేసి రెండవ పూట వ్యవసాయ పనులు చేసుకునేందుకు వీలుగా ఉండేది.

రెండవ పూట పని విరమించుకోవాలని డిమాండ్ చెయ్యడం జరిగింది

వేసవి ఎలవన్స్ తో 288 రూపాయలు ఇవ్వవలసి ఉండగా 130 నుండి 150 రూపాయలు చెల్లించడానికి ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి.

ఒక్క కుటుంబానికి 200 పని దినాలు ఇవ్వాలని కనీసం కూలీ 600 రూపాయలు ఇవ్వాలని,ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని,మెట్లుకు మొబైల్ ఇవ్వాలని, మెడికల్ కిట్ పని ప్రదేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిసిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమేల. నాగులులి,

ఎగువశోభ మాజీ లిసర్పంచ్ సొంటరి. సుబ్బారావు,

మాజీ సర్పంచ్ లిపాంగి.మొద్దులి, లి పాంగి. శాంతి రావులి, లిసాగర. జక్కయ్య,పాంగి.దయకర్ (పాస్టర్) గారు పాంగి.మదులి (పాస్టర్)

కోనేపు ఆనంద్.ప్రసాద్ జీవన్,రాజు, మహిళలు, యువత ఉన్నారు.

# అల్లూరి పేరున 125 రూపే నాణాన్ని విడుదల చేయాలి



డాబాగార్డెన్స్ (విజయభాను న్యూస్): భరతమాత ముద్దు బిడ్డ స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 125వ జయంతోత్సవాలను పురస్కరించుకుని ఆజాదీకా అమ్రుత్ మహెూత్సవంలో భాగంగా అల్లూరి పేరున 125 రూపే నాణాన్ని విడుదల చేయాలని జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. శనివారం విశాఖలోని విజెఎఫ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేరున 125 రూపే వాణాన్ని విడుదల చేసారని అదే సంవత్సరం 1897లోనే జన్మించిన అల్లూరి పేరున 125 రూపే నాణాన్ని అల్లూరి జయంతి జూలై 4లోగా విడుదల చేయాలని ఆయన కోరారు. 2006లో పార్లమెంట్ ప్రాంగణంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, అల్లూరి సీతారామరాజు విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఉండగా ఒక్క ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేఎశారని, నేటి వరకు అల్లూరి విగ్రహం ఏర్పాటుకు నోచుకోలేదన్నారు. కేంద్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉంటే మా జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నియమ నిబంధనలకు లోబడి ఎన్ని లక్షలు ఖర్చు అయినా తాము ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అజాదీ కా అమృత్ మహెూత్సవంలో భాగంగా అల్లూరి 126వ జయంతోత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించతల పెట్టినందులకు కేంద్ర ప్రభుత్వానికి పడాల కృతజ్ఞతలు తెలియచేసారు. జాతీయ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు, అప్పన్న ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, అల్లూరి పుట్టింది విశాఖజిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామం, వీర మరణం పొందింది కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం అని అల్లూరి 125వ జయంతోత్సవాలు ప్రారంభోత్సవ సభ భీమవరంలో కాకుండా అల్లూరి పోరాటం చేసిన క్రిష్ణదేవీపేట ప్రాంతంలో ఏర్పాటు చేయడం ద్వారా అల్లూరి చరిత్ర, ఆప్రాంతానికి మరింత గుర్తింపు వచ్చేదని.. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ద్రుష్టికి తీసుకు వెళ్లేందుకు క్రుషిచేస్తామన్నారు. జిల్లాల విభజనలో అల్లూరి సీతారామరాజు పేరుతో ఆయన నడయాడిన ప్రదేశాలను జిల్లాగా ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలియచేసారు. అల్లూరి చరిత్ర పరిశోధకులు పి.బాలభాను(ఈఎన్ఎస్ బాలు) మాట్లాడుతూ, అల్లూరి చరత్రను పాఠశాల నుంచి యూనివర్శిటీ స్థాయి వరకూ పాఠ్యాంశాల్లో చేర్చడంతోపాటు, నాటి మద్రాసు ప్రావిన్సు ప్రభుత్వం నాటి గెజిట్లు కేంద్రం ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలన్నారు. అల్లూరి నడయాడిన, పోరాటం సాగించిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేసి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సంఘం ప్రతినిధి యర్రా నాగేశ్వర్రావు మాట్లాడుతూ, అల్లూరి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినా, రాష్ట్రమంతా ఒక ఉత్సవంలా చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా అల్లూరి విశిష్టత, చరిత్ర, బావి తరాలకు తెలిసే అవకాశం వుంటుందన్నారు. అల్లూరి సీతారామరాజు, ఆయన అనుచరులు సమధుల ప్రాంతంతోపాటు చుట్టు ప్రక్కల ప్రదేశాలను అభివృద్ధి చేయాలన్నారు. సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి శ్యామల మాట్లాడుతూ, అల్లూరి ప్రధాన అనుచరులు గాం గంటందొర, మల్లుదొర విగ్రహాలను అల్లూరి జిల్లాలోని అన్నిప్రాంతాల్లో పెట్టించాలన్నారు.

కార్యవర్గ సభ్యులు ఎఎన్ఎస్.నారాయణ మాట్లాడుతూ, అల్లూరి చరిత్రను దేశవ్యాప్తంగా తెలిసేలా కేంద్రం ప్రత్యేక చొరవ తీసుకోవడంతోపాటు ఆయన వాస్తవ చరిత్ర తెలిసే విధంగా నాటి మద్రాసు ప్రావిన్సు ప్రభుత్వం నాటి ఆధారాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆదివాసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గడుతూరి రామ్ గోపాల్ మాట్లాడుతూ, అల్లూరి సెంట్రల్ పార్కును ప్రభుత్వం నిర్మించడానికి తలపెట్టిందని, అందులో అల్లూరి చరిత్రకుసంబంధించిన అన్ని అంశాలను పొందుపరచాలని, వాటి నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యువజన సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీమోదకొండమ్మ అమ్మవారు

## ఈ నెల 15 నుండి 17 వరకు ఘనంగా ఉత్సవాలు




అల్లూరిజిల్లా. (విజయభాను)పాడేరు : మన్యం వాసుల ఆరాధ్య దైవం,కోర్కెలు తీర్చే కల్పవల్లి పాడేరు మోదకొండమ్మ ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు సంబందించి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు.

భక్తుల కోర్కెలు తీర్చే కొండ దేవతగా, భక్తజనకోటి కొంగు బంగారంగా,మన్యం వాసుల ఆరాధ్యదైవంగా పాడేరు మోదకొండమ్మను భక్తులు భక్తి తో పూజిస్తారు. మోదకొండమ్మ అంటే గిరిజనులకు ఎంతో విశ్వాసం. విశాఖ ఏజెన్సీ తో పాటు విజయనగరం శ్రీకాకుళం విశాఖపట్నం,ఉభయగోదావరి జిల్లాలతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తుంటారు.ప్రతి ఏటా మే నెలలో అమ్మవారి ఉత్సవాలు భారీ ఏర్పాట్లతో నిర్వహిస్తుంటారు.ఈ ఏడాది మే 15 16 17 తేదీల్లో మోదకొండమ్మ ఉత్సవాలు జరుపుకునేందుకు వేదపండితులు నిశ్చయించారు.

మోదకొండమ్మ పూర్వ చరిత్ర

పాడేరు లో కొలువై నిత్యపూజలందుకుంటున్న మోదకొండమ్మ వాస్తవ జన్మస్థలి ఘాట్ రోడ్డులోని దట్టమైన అడవుల మధ్య ఉందని పూర్వీకులు చెప్పేవారు. ఒడిస్సా రాష్ట్రం నందా పురం రాజ్యానికి చెందిన మహారాణి, మాకలశక్తి, భైరవుడు దంపతుల ఏడుగురు సంతానంలో పెద్దకుమార్తె ను మోదకొండమ్మ గా చెప్పుకుంటారు. ఆమె చెల్లెలు సైతం దేవతామూర్తులుగా వివిధ ప్రాంతాలలో వెలిసారని చరిత్ర చెబుతోంది.పెద్దక్క మోదకొండమ్మ కాగా, చెల్లెలు కోవామలమ్మ పాడేరు మండలం వంట్లమామిడివద్ద ఘాట్ రోడ్లో, దారాలమ్మ జికె వీధి మండలం దారాలమ్మ ఘాట్ లో,మావులమ్మ జి మాడుగుల మండలం కొత్తపల్లి లో, బొడకొండమ్మచింతపల్లి ఘట్ లో, కూటికొండమ్మ వి. మడుగులమండలం కింతలి ప్రాంతంలో కొలువైయ్యారు. మోదకొండమ్మ తోపాటు ఆయా ప్రాంతాల్లో ఉన్న ఆరుగురు చెల్లెలు దేవతామూర్తులుగా కొలువై పూజలు అందుకుంటున్నారు. అయితే మోదకొండమ్మ పెద్ద కావడంతో మోదకొండమ్మ కు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. తల్లి ని మొక్కు కుంటే కోరిన కోర్కెలు కచ్చితంగా తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం

ఉత్సవాలకు శ్రీకారం.. ఆలయ నిర్మాణం

పాడేరు 15 కిలోమీటర్ల దూరంలో ప్రస్తుతం మోదకొండమ్మ పాదాలు ఉన్న ప్రాంతంలోనే పూర్వం ఒక చిన్న గుడిని నిర్మించారు. చుట్టుపక్కల ప్రాంత ప్రజలంతా అక్కడికే నడుచుకుంటూ వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించేవారు. మోదకొండమ్మ జన్మదినమైన మే 12 న ఉత్సవాలు నిర్వహించేందుకు స్థానికుడైన వెయ్యకుల.వెంకటరావు1970లో శ్రీకారం చుట్టారు. అమ్మవారి పాదాలు వద్ద పూజలు నిర్వహించి, పాడేరు లో ఉత్సాహం నిర్వహిస్తే బాగుంటుందనే భావనతో అప్పటినుండి ఇక్కడ ఉత్సవాన్ని జరుపుకుంటారు. 1985 వరకు కొంతమంది దాతల సహకారంతో ఆయనే మోదకొండమ్మ ఉత్సవాలు నిర్వహించేవారు. తర్వాత అమ్మవారి పాదాల వద్ద దూరంగా భావించి పాడేరు మోదకొండమ్మ ఆలయం నిర్మించాలని అప్పటి తహసిల్దార్ జమ్మలమడుగు దాశరధిశర్మ స్థానిక పెద్దలతో చర్చించారు. రెవిన్యూ అధికారి లేక ఉమామహేశ్వర పాత్రుడు ఆలయం నిర్మాణానికి స్థలాన్ని దానం చేశారు. అందరి సహకారంతో 1985లో ఆలయ నిర్మాణం, మోదకొండమ్మ విగ్రహ ప్రతిష్ట జరిగింది.అప్పటి నుంచి మోదకొండమ్మ పూజలందుకుంటున్నారు. అయితే గిరిజన ప్రాంతానికి చెందిన వారే కాకుండా ఉత్తరాంధ్ర,ఉభయగోదావరి జిల్లాల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు.

# వైకాపా ప్రభుత్వంలో కాపులకు న్యాయం జరిగింది..

- ఎండా డ వద్ద కాపు భవనం నిర్మాణం కోసం ఉచితం గా స్థలం కేటాయించడం సంతోషం
- మా సమస్యలపై స్పదించినందుకు ఎంపీ విజయ్ సాయిరెడ్డి కి ధన్యవాదాలు
- గంటా ఎన్నికల లబ్ధి కోసం కేవలం పదవి లో కాపు భవనానికి శంకుస్థాపన చేసి మోసం చేశారు
- గంటా ను నేడు అన్ని పార్టీలు చీ కొట్టాయి
- కొంత మంది చెంచా గాళ్ల తో ఆయన కాపు అంటూ సమావేశాలు పెడుతున్నారు.



విశాఖపట్నం (విజయభాను న్యూస్): క్యాబినెట్ మీటింగ్ లో ఐక్య కాపునాడు సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకుని భీమిలి నియోజకవర్గం ఎండాడలో కాపు భవనం కోసం ఉచితంగా భూమి కేటాయింపు చేయడానికి నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి మా ధన్యవాదాలు తెలియ పరచు కుంటున్నామని ప్రధాన కార్యదర్శి యన్. వి. రమణ,తోట రాజీవ్ కాపు నేత అన్నారు. అలాగె ఈ అంశంలో మాకు సహకరించిన రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి కి మా ధన్యవాదాలు. అదేవిధంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఈ అంశానికి ప్రాధాన్యతనిస్తూ మా కార్యసాధనకి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ వైస్సార్ సిపి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో చట్టబద్ధంగా కాపు భవనానికి ఉచితంగా భూమిని కేటాయించడంలో ముఖ్య పాత్ర వహించినందుకు మా ప్రత్యేక ధన్యవాదములు.

అలాగే ఈ కార్యసాధనలో తన వంతు సహాయ సహకారాలు అందించిన విశాఖ జిల్లా మాజీ ఇన్చార్జి మంత్రి వర్యులు కురసాల కన్నబాబు కి మా ధన్యవాదాలు. అదేవిధంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ హయాంలో ఈ విజయం సాధించినందుకు ఆయనకి ప్రత్యేక అభినందనలు. విశాఖ జిల్లా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆనాడు 2019 ఎలక్షన్స్ ముందు ఏ అనుమతులు లేకుండా కుట్రపూరితంగా అధికార దుర్వినియోగం చేస్తూ కాపు భవనానికి శంకుస్థాపన చేసి యావత్ కాపు జాతికి ద్రోహం చేశాడు మరియు అక్కడితో ఆగకుండా ఇటీవలే ఈ అంశాన్ని తెర మీదకు తీసుకువచ్చి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నించాడు.

కానీ ఐక్య కాపునాడు దీనిని తీవ్రంగా ఖండిస్తూ ఐక్య కాపునాడ జిల్లా అధ్యక్షులు తోట రాజీవ్ మరియు ఉపాధ్యక్షులు బి ఎన్ మూర్తి నాయకత్వంలో సంకల్ప సేవా సమితి, రాయల్ క్లబ్, కాపు సంక్షేమ సమితి మరియు విశాఖ జిల్లా లో ముఖ్య సంఘాల మద్దతుతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు పూర్తి సహాయ సహకారాలతో ఈ కార్యాన్ని సాధించడం జరిగింది.

సమష్టి కృషితో సాధించిన ఈ కార్యసాధన పట్ల ఆనందం ప్రకటిస్తూ.. జాతి పట్ల కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న గంటా శ్రీనివాసరావు లాంటి నాయకులను మరియు వారి తొత్తులను హెచ్చరిస్తూ.. మీ భాగస్వామ్యం లేని అంశాల్లో చొరవ తీసుకుంటూ మా ఐక్యతను భంగపరిచే కార్యక్రమాలను తీవ్రంగా ఖండిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పరమపూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ 66 వ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పరమపూజ్య శ్రీ శ్రీ రవిశంకర్ 66 వ జన్మదిన వేడుకలు సుబ్బలక్ష్మి కళ్యాణ మండపంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ విశాఖ ప్రతినిధులు డి.గోపికృష్ణ, టి.రాధిక, శంకరనారాయణ, రాధాకృష్ణ, లక్ష్మణ్ తదితరుల ఆధ్వర్యంలో సత్సంగ్ సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఆధ్యాత్మిక భజనలు, ధ్యానం పూజా కార్యక్రమాలు నిర్వ హించడంతోపాటు స్వామీజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని 20 కేజీల కేక్ కత్తిరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా సీ ఫుడ్స్ కంపెనీ నిర్వాహకులు కిషోర్ కుమార్, చంద్రన్, సీనియర్ న్యాయవాది పృథ్వీరాజ్, ఏ కే.నంద, పద్మజ, కవిత, సన్ మూర్తి, నారాయణ రావు, తిలక్ తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి బీసీ సదస్సుకు

# అందరూ సహకరించాలి

### బీసీ సంక్షేమ సవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం యొక్క సర్వ సభ సమావేశం శుక్రవారం సంఘం కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సంఘం యొక్క భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి సంఘ సభ్యులు అందరూ కృషి చేయాలని త్వరలోనే నిర్వహించబోయే రాష్ట్రస్థాయి బీసీ సదస్సు అందరూ సహకరించాలని వచ్చే నెల నుండి కొత్తగా విభజించబడిన జిల్లాలవారీగా జిల్లా అధ్యక్షులు నియమించుకునే ప్రయత్నం అందరూ సహకరించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి సంఘం ఉపాధ్యక్షు రాలు మాజీ కార్పొరేటర్ హేమలత సంఘం సలహాదారు సిహెచ్ వెంకటేశ్వరరావు సంఘం ప్రధాన కార్యదర్శి కోట రమేష్ సంఘం కార్యదర్శి పిల్ల అప్పారావు పార్లమెంట్ కమిటీ కార్యదర్శి పి సత్యనారాయణ చారి నార్త్ అధ్యక్షులు కె మురళీకృష్ణ సంఘం సభ్యులు అన్నపూర్ణ బి లక్ష్మి కే కాత్యాయని హరీష్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిమ్స్ యంగ్ మేన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# సున్తీ కథన కార్యక్రమం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 35 వ వార్డు పరిధిలో కురాన్ ఆచారం ప్రకారం ముస్లిమ్స్ యంగ్ మేన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సున్తీ కథన ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విల్లూరి భాస్కర రావు 35 వ వార్డు కార్పొరేటర్ మాట్లాడుతు తూ ఎన్నో దేశవిదేశాల్లో ఎంతో పేరుప్రఖ్యాతులు గాంచిన వైద్య శాస్త్రవేత్తలు కూడా చేయించుకోవడం వలన సైంటిఫిక్ గా చాలా మంచిదని ఆరోగ్యంగా ఉంటారని ఎటు వంటి ఫంగల్ ఫంగస్ ఇన్ఫెక్షన్ రాకుండా ఉంటుందని అందరూ ఆరోగ్యంగా ఉండే కార్యక్రమం అని చెబుతున్నారని ఈ కార్యక్రమాన్ని హాస్పటల్లో చేయించు కోవాలంటే ఐదు వేల రూపాయల నుంచి పది వేల రూపాయల ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం అని ఈటువంటి కార్యక్రమాన్ని ఈరోజు ఉచితంగా స్వచ్ఛందంగా ముస్లిం యంగ్ యంగ్ మెన్ అసోసియేషన్ వారు జరిపించడం చాలా ఆనందం అని ప్రజలు ఎటువంటి అనుమానాలు పెట్టుకోకుండా కార్యక్రమంలో పాల్గొని సున్తీ కథన చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

అలాగే ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని అసోసియేషన్ వారిని అభినం దిస్తూ వారికి రాబోయే రోజుల్లో ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిం చడంలో ముందు ఉంటానని హామీ ఇచ్చారు.

సదా మీ సేవలో మీ సోదరుడు సేవకుడు విల్లూరి భాస్కరరావు.


# టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాఖపట్నం : 10 వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ అదేశాల మేరకు ఎస్.ఐ.జి నగర్లో వార్డు ఐటీడీపి విభాగం ఆధ్వర్యంలో జోరుగా కొనసాగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి కేతా సత్య నారాయణ,ఐటీడీపి ఇంచార్జి డొంక రామ దీపక్,వి.అప్పారావు, రమణి, బొట్టా చంటి, సత్తార్ బాషా,మద్దిల రాజేష్,గంగాధర్, లక్ష్మి,వేమల వెంకట రావు,ఆచారి,కొండమ్మ,బుగత తాతా రావు,బుజ్జమ్మ,వాసు,చైతన్య తది తరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ (విజయభాను న్యూస్) : మండలంలోని మాధల. పంచాయతీ. పరిధిలోగలా. బోర్రిగూడ గ్రామంలోగల. వంతెన కురిసిన బారివర్షానికి వంతెన దాటాడానికి నరకయాత్తన. పడవల్సిందే వాహనచోదకులు. పాదాచారులు ఆయాపరిసరా ప్రాంతాల ప్రజలు గ్రమల్లోకి వేలాలి అంటే తప్పని పాట్లు అనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .**

# ఔషధాల పుంత.. 'చింత'



చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని 'భారతదేశపు ఖర్జూరం' అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ 'సి'లు పుష్కలంగా ఉంటాయి. సీమచింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.

చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని 'భారతదేశపు ఖర్జూరం' అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ 'సి'లు పుష్కలంగా ఉంటాయి. సీమచింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.

ముళ్లు లేని సీమచింత



సీమచింత చెట్టు అనగానే దాని నిండా ముళ్లు ఉంటాయి. జంగిల్ జిలాబీ డ్వార్ఫ్ రకానికి చెందిన ఈ మొక్క ఎన్నో వింతలు, మరెన్నో విశేషాలు కలిగి ఉంది. ఈ చెట్టుకి ముళ్లు ఉండవు. మామూలు చింతచెట్టు ఆకులు పచ్చగా ఉంటాయి. కానీ ఈ చెట్టు ఆకులు తెల్లగా, కాస్త ఎర్రని, పచ్చని బొట్లతో ఉంటుంది. చెట్టు మూడు లేదా నాలుగడుగులు ఎత్తు వరకూ పెరుగుతుంది. చిన్ని చిన్ని కాయలు కాస్తుంది. మొక్క కాంతివంతంగా అందంగా ఉంటుంది. దీని ధర కూడా ఎక్కువే! దీన్ని ఎక్కువగా కుండీల్లో ఆరు బయట పెంచుతారు.

చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని 'భారతదేశపు ఖర్జూరం' అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ 'సి'లు పుష్కలంగా ఉంటాయి. సీమచింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.



తియ్యని చింత..

చింతకాయ ఆ పేరు చెప్పగానే పుల్లని రుచి మదిలో కదలాడి నోరూరుపోతుంది. అలాంటి చింతకాయలు మధురమైన తీపి రుచిలో కాస్తాయంటే చాలా మందికి ఆశ్చర్యమే. స్వీట్ టేమరిండ్ పేరుతో పిలిచే ఈ తియ్య చింత లోపలి గుజ్జు భాగం ఎర్రగా ఉంటుంది. పండితే మరింత తీపి ఉంటుంది. ఈ మొక్కలు నాటిన నాలుగేళ్లకే కాయలు కాస్తాయి. పెద్దసైజు కుండీల్లో కూడా వీటిని పెంచుకోవచ్చు.

చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని 'భారతదేశపు ఖర్జూరం' అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ 'సి'లు పుష్కలంగా ఉంటాయి. సీమచింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.

మద్దిరెడ్డి చింత.. : ప్రస్తుత మార్కెట్లో అత్యంత గిరాకీ ఉన్న సరికొత్త చింత ఇది. థాయిలాండ్ రకానికి చింత చాలా పుల్లగా ఉంటుంది. దీన్నే జైయింట్ టేమిరిండ్ అని కూడా పిలుస్తారు. కాయలు చాలా పెద్దగా ఉంటాయి. కేవలం ఆరే ఆరు కాయలు కేజీ తూగెస్తాయి. నాటిన మూడేళ్లలో కాపుకొచ్చేస్తాయి. ఐదడుగుల చెట్టే కాపు కాసేస్తుంది. చెట్టు పొడవుగా కాకుండా గుబురుగా పెరుగుతుంది. ఎకరాకు 90 నుంచి 100 మొక్కలు వేసుకుని, పంట పండించుకోవచ్చు. ఎర్రనేలలో మరీ బాగా పెరుగుతాయి.చింత, సీమచింత మన సామాజిక వృక్షాలు. బంజర భూములు, అటవీ భూముల్లోనూ, చిత్తడి నేలల్లోనూ పెరిగే చెట్లివి. ఆలనా పాలనా లేకపోయినా, నీటివనరు లేకపోయినా తట్టుకుని పెరిగే చెట్లివి. ఇవి వందల సంవత్సరాలు మనగలుగుతాయి. మనం వంటల్లో ఉపయోగించే చింతపండు ఈ చింతకాయల నుంచే వస్తుంది. దీన్ని 'భారతదేశపు ఖర్జూరం' అంటారు. ఇది ఫాబేసి కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయనామం టేమరిండస్ ఇండికా. కొద్దిగా వగరు, ఇంకొద్దిగా తీపి ఉండే రింగు రింగులు తిరిగిన సీమచింతను జంగిల్ జిలేబి అంటారు. ఎన్నో ఔషధ గుణాలు కలిగిన సీమచింతలో క్యాల్షియం, ఫాస్పరస్, ఐరన్, నియాసిన్, విటమిన్ 'సి'లు పుష్కలంగా ఉంటాయి. సీమచింత చెట్టుకి నిండా ముళ్లుంటాయి. వీటి ఆకుల్ని మేకలు, గొర్రెలు బాగా తింటాయి. అయితే ఇటీవల కాలంలో ఈ మొక్కల సంతతి తరిగిపోవడంతో అంతరించిపోతున్న జాబితాలోకి జీవవైవిధ్య మండలి చేర్చింది. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తు వరకూ పెరుగుతుంది.



# పైనాపిల్ తింటే ఎన్నో ప్రయోజనాలు



తింటున్నప్పుడు కొంచెం తీయగా, ఇంకొంచెం పుల్లగా ఉండే పైనాపిల్ అంటే చాలా మంది ఇష్టంగా తింటుంటారు. అయితే వీటి వల్ల చాలా ప్రయోజనాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి అవసరమైన విటమిన్లు, పోషకాలు పైనాపిల్‌లో పుష్కలంగా ఉన్నాయని పేర్కొంటున్నారు. మనకు 'విటమిన్ సి' ఎంతో అవసరం. అయితే ఓ రోజుకు సరిపడా విటమిన్ సి ఒక కప్పు పైనాపిల్ నుంచి లభిస్తుంది. ఫలితంగా శరీరంలో రోగ నిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. కణాల మరమ్మతుల్లోనూ, కణజాలాన్ని పునర్మించడంలో ఉపయోగపడే 'విటమిన్ సి' పైనాపిల్‌లో మనకు కావాల్సిన మోతాదులో లభిస్తుంది.

ఇక ఇందులో యాంటీ యాక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. అవి కణాలను ఆరోగ్యంగా ఉంచుతూ వృద్ధాప్యం దగ్గరకు రానీయకుండా కాపాడుతుంది. గుండె జబ్బులు, కేన్సర్ వంటివి రాకుండా అడ్డుకుంటుంది. ఇక వ్యాయామం చేసే వారు పైనాపిల్ తిన్నా, జ్యూస్‌ను తాగినా మరిన్ని అదనపు ప్రయోజనాలుంటాయి. వేగంగా బరువు తగ్గడంలో ఇది దోహదపడుతుంది. జీర్ణ వ్యవస్థ సమస్యలు రాకుండా పైనాపిల్ కాపాడుతుంది. కడుపునొప్పి, అజీర్తి వంటి వాటిని దరి చేరనీయదు. ఇందులో ఉండే బ్రొమెలనిన్ అనే ఎంజైమ్ ఆహారం త్వరగా జీర్ణం అయ్యేందుకు కృషి చేస్తుంది. మల బద్ధకాన్ని ఇది దూరం చేస్తుంది. ఇలా ఎన్నో ప్రయోజనాలున్న పైనాపిల్‌ను రోజూ తీసుకుంటే చక్కటి ఆరోగ్యం సాధ్యపడుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు.

## విటమిన్ సి మరియు బి6 పుష్కలంగా ఉండే ఎర్రటి అరటిపండ్లు



ఎర్ర అరటిపండ్లలో విటమిన్ సి మరియు బి6 పుష్కలంగా ఉన్నాయి. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఈ పోషకాలు అవసరం. ఒక చిన్న ఎర్రటి అరటిపండులో 9 నుండి 28 శాతం విటమిన్ సి మరియు బి6 ఉంటాయి. విటమిన్ సి మీ రోగనిరోధక వ్యవస్థ కణాలను బలోపేతం చేయడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుతుంది.ఎర్రటి అరటిపండు మూత్రపిండాలకు మేలు చేస్తుంది. ఇందులోని పొటాషియం కిడ్నీలో రాళ్లను నివారించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పండులో విటమిన్ సి మరియు బి6 ఉన్నాయి, ఇవి మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. చర్మానికి మంచిది. అలాగే రక్తాన్ని శుభ్రపరుస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. శక్తి స్థాయిని పెంచుతుంది మరియు రక్తహీనతను నివారిస్తుంది. కంటి సమస్యలు రాకుండా కాపాడుతుంది.

## ఎక్కువగా పుచ్చకాయ తింటే ఏమవుతుందో తెలుసా?



ఎండాకాలం వస్తే పుచ్చకాయలు వస్తాయి. చాలా మంది దాహం తీర్చుకోవడానికి పుచ్చకాయ తింటారు. అయితే పుచ్చకాయను ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయి పెరుగుతుంది. అలా జోడించిన అదనపు నీరు విసర్జించబడకపోతే, అది రక్త పరిమాణంలో పెరుగుదలకు దారితీస్తుంది. ఫలితంగా కాళ్లలో వాపు, అలసట, కిడ్నీ ఫెయిల్యూర్.. ఇలా శరీరంలో సోడియం స్థాయిలు కూడా తగ్గుతాయి.

100 గ్రాముల పుచ్చకాయలో దాదాపు 30 కేలరీలు ఉంటాయి. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల 500 గ్రాముల వరకు అంటే అరకేజీ వరకు తీసుకోవచ్చు. అంటే దీని ద్వారా శరీరంలోకి 150 కేలరీలు అందుతాయి. అలాగే, ఇందులో 100 గ్రాములకు ఆరు గ్రాముల చక్కెర ఉంటుంది. కాబట్టి పుచ్చకాయలో అర కిలోకు 30 గ్రాముల చక్కెర ఉంటుంది. పుచ్చకాయ తినడం చెడు కాదు కానీ అతిగా తినడం అనారోగ్యకరం. అందుకే ఏ పండ్లనైనా సరైన మోతాదులో మాత్రమే తినాలని వైద్య నిపుణులు అంటున్నారు.

# వేసవిలో చల్లచల్లని పుదీనా లస్సీ...



వేసవిలో చల్ల చల్లని పానీయాలను తాగాలని ప్రతి ఒక్కరికి అనిపిస్తుంటుంది. సాధారణంగా పెరుగుతో రకరకాల లస్సీలను తయారు చేసుకొని తాగుతూ ఉంటాం. అలాంటప్పుడు పుదీనాతో ఇంట్లోనే తయారు చేసుకునే ఒక లస్సీ రెసిపీని తెలుసుకుందామా.

కావలసిన పదార్థాలు: పుదీనా ఆకులు -కొన్ని, పెరుగు - 1 కప్పు, ఉప్పు- రుచికి సరిపడా , ఐస్ క్యూబ్స్.

తయారీ విధానంబీ ముందుగా పుదీనా ఆకులను శుభ్రంగా కడిగి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక జార్ పెరుగు, పుదీనా ఆకులు, రుచికి సరిపడా ఉప్పు, కొన్ని ఐస్ క్యూబ్స్ ను వేసి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఇలా మిక్సీ పట్టుకున్న దానిని గ్లాసులో పోసుకోవాలి. దీంతో ఎంతో రుచిగా ఉండే పుదీనా లస్సీ తయారవుతుంది.పుదీనా ఆకులను మరీ ఎక్కువగా వేసుకుంటే అంత రుచిగా ఉండదు. కొంచెం ఫ్లేవర్ కోసం ఐదారాకులు వేసుకుంటే సరిపోతుంది. పుదీనా లస్సీలో తీపిని ఇష్టపడే వారు పంచదార లేదా తేనెను వేసుకోవచ్చు. దీనిని తాగడం వల్ల శరీరానికి చలువ చేయడమే కాకుండా శరీరానికి తక్షణ శక్తి అందిస్తుంది.

## రాత్రి వేళ నడకతో ప్రయోజనాలివే



చాలా మంది రాత్రి పూట భోజనం చేసిన తర్వాత నడుస్తూ ఉంటారు. తిన్నది జీర్ణం కావడానికే వారు అలా చేస్తుం టారని కొందరు తేలిగ్గా తీసుకుంటుంటారు. అయితే రాత్రి పూట భోజనం చేసిన తర్వాత కొద్ది సేపు నడిస్తే శరీరానికి ఎన్నో ప్రయోజనాలు న్నాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రి పూట భోజనం చేశాక, 20 నుంచి 30 నిమిషాలు నడవాలి. ఇలా చేయడం వల్ల శరీరంలో మెటబాలిజం పెరుగుతుంది. వ్యాధులను కట్టడి చేసేలా రోగ నిరోధక శక్తి శరీరానికి చేకూరుతుంది. మధుమేహ బాధితులు రాత్రి పూట వాకింగ్ చేస్తే షుగర్ స్థాయిలను అదుపులో ఉంటాయి. ఇలా చేయడం వల్ల రక్త ప్రసరణ అందరిలో మెరుగ్గా ఉంటుంది. ఫలితంగా మానసిక ఒత్తిడి దూరమై, శరీరం చురుగ్గా ఉంటుంది.

## అధిక రక్తపోటు ఉన్నవారు వీటిని తీసుకోకూడదు...!



అధిక రక్తపోటు గతంలో వృద్ధులలో కనుగొనబడింది. అయితే ఇప్పుడు యూత్ లో కూడా దర్శనమిస్తోంది. అధిక బీపీ సమస్యకు కారణం రెగ్యులర్ డైట్ లేకపోవడం, జీవనశైలిలో తేడాలు. అయితే, చాలా మంది ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోరు. అయినప్పటికీ, అధిక రక్తపోటుకు చికిత్స చేయకుండా వదిలేస్తే ప్రాణాంతకం కావచ్చు. అధిక బీపీ ఉన్నవారు ఈ క్రింది పదార్థాలకు దూరంగా ఉండాలి.

ఉప్పులో సోడియం ఎక్కువగా ఉండటం వల్ల అధిక రక్తపోటు రోగులకు ఉప్పు శత్రువుగా చెబుతారు. అధిక రక్తపోటు ఉన్న రోగులలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. కొందరికి ఆహారం మీద ఉప్పు చల్లడం అలవాటు. అటువంటి పదార్థాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకోకూడదు. ఆహారంలో సముద్రపు ఉప్పుకు బదులుగా రాతి ఉప్పును ఉపయోగించడం మంచిది. ప్రాసెస్ చేసిన మాంసాన్ని వాడకూడదు. ఎందుకంటే ఇందులో సోడియం కంటెంట్ కూడా ఎక్కువగా ఉంటుంది. దానిని కాపాడేందుకు ఉప్పు కలుపుతారు. కాబట్టి, ప్రాసెస్ చేసిన మాంసాన్ని తినకూడదు. ఇది కాకుండా సాస్, ఊరగాయ, చీజ్ లేదా బ్రెడ్‌తో మాంసాన్ని తినడం వల్ల సమస్య వేగంగా పెరుగుతుంది. కాబట్టి బీపీ ఎక్కువగా ఉన్నవారు ప్రాసెస్ చేసిన మాంసానికి దూరంగా ఉండాలి. కాఫీలోని కెఫిన్ రక్తపోటును పెంచడానికి పనిచేస్తుంది. అందువల్ల, అధిక రక్తపోటు ఉన్న రోగులకు కాఫీ తాగమని నిపుణులు సలహా ఇవ్వరు. మీకు అధిక రక్తపోటు సమస్య ఉంటే, కాఫీని మానేయడం మంచిది.

## కిడ్నీస్టోన్స్ ను తొలగించండి ఇలా ?



ఇటీవలి కాలంలో కిడ్నీలో రాళ్లు ఎక్కువవుతున్నాయి. ఎక్కువ పని గంటలు, శరీరానికి సరిపడా నీరు అందకపోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. కిడ్నీ స్టోన్ యొక్క లక్షణాలు ఏమిటో తెలుసు కుందాం.విపరీతమైన వెన్నునొప్పి, కడుపునొప్పి, మూత్ర విసర్జనలో హెచ్చుతగ్గులు, మూత్రనాళంలో మంట, గులాబీ, ఎరుపు లేదా తెలుపు మూత్రం, మూత్రంలో దుర్వాసన, తరచుగా మూత్రవిసర్జన వంటి లక్షణాలు ఉంటాయి.అదనంగా, ఇన్ఫెక్షన్ తర్వాత వికారం, వాంతులు, చలి మరియు జ్వరం మూత్రపిండాల్లో రాళ్ల ఉనికిని సూచిస్తాయి. కిడ్నీలో రాళ్లను మందులతో తొలగించవచ్చు. అయితే ఈ లక్షణాలు స్వల్పంగా ఉంటే ఇంట్లోనే చికిత్స చేయవచ్చు. ఎలాగో తెలుసుకుందాం.ఆయుర్వేదం- కిడ్నీలో రాళ్లను వదిలించుకోవడానికి ఒక వ్యక్తి క్రమం తప్పకుండా నిమ్మరసం తాగాలని పరిశోధనలు చెబుతున్నాయి. నిమ్మకాయలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కాల్షియం నుండి రాళ్ళు ఏర్పడకుండా శరీరం నిరోధిస్తుంది. సిట్రిక్ యాసిడ్ రాయిని విచ్ఛిన్నం చేస్తుంది మరియు దానిని బయటకు పంపుతుంది.నిమ్మరసం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. లెమన్ వాటర్ రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల శరీరంలోని బ్యాక్టీరియా నశిస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఆయుర్వేద శాస్త్రాలలో తులసికి చాలా ప్రాముఖ్యత ఉంది. తులసి ఆకులలో ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది, ఇది మూత్రపిండాల్లో రాళ్లను కరిగించి నొప్పిని తగ్గిస్తుంది. తులసి ఆకులలో శరీరజీర్ణవ్యవస్థను మెరుగుపరచడానికి ఉపయోగించే అనేక పోషకాలు ఉన్నాయి.తులసి ఆకులు శరీరంలో ఎలాంటి వాపునైనా తగ్గిస్తాయి. తులసి ఆకు రసంలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి, ఇవి శరీరంలో మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అయితే, అన్ని మూత్రపిండాల్లో రాళ్లు ప్రారంభ దశలో పని చేయవు. వ్యాధి ముదిరిన తర్వాత తప్పకుండా వైద్యుడిని సంప్రదించండి.



## పాలు ఏ సమయంలో తాగాలి?

పాలు శరీరానికి కావాల్సిన బలాన్ని ఇస్తుంది. అయితే కొంత మంది ఉదయాన్నే పాలు తాగుతుంటారు. మరి కొందరు సాయంత్రం తాగుతుంటే.. పాలు తాగకుండా నిద్రకు ఉపక్రమించని వారు మరికొందరు ఉంటారు. పాలు తాగే సమయంపై చాలా మందిలో కన్ఫ్యూజన్ ఉంది. అయితే ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ చేసేటప్పుడు పాలు తాగితే న్యూట్రియెంట్స్ అంది ఇమ్యూనిటీ పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇక రాత్రి పడుకునే ముందు పాలు తాగితే పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ విడుదలై మంచి నిద్ర పడుతుందట. అలాగే నెర్వస్ సిస్టమ్ రిలాక్స్ అవుతుంది. అయితే ఆయుర్వేదం ప్రకారం పాలు సాయంత్రం పూట తాగాలని అంటుంటారు. ఇక పాలలో గుడ్ ఫ్యాట్స్, ప్రోటీన్, విటమిన్-డి, మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటివి ఉంటాయి. పాలు తాగితే ఎముకలు బలంగా ఉంటాయి. బీపీ నార్మల్ గా ఉంటుంది.

# ఫుడ్ సేఫ్టీ అథారిటీ వారిచే ఈట్ రైట్ మేళా మరియు వాకథాన్ నిర్వహణ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆజాది అమృతోత్సవ్ లో భాగంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బ్రాంచ్ ఆఫీస్ విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి ఈట్ రైట్ మేళాను విశాఖపట్నంలో 14 మే 2022 శనివారం 10 నుండి ఉదయం నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఫుడ్ సేఫ్టీ అఫ్ ఇండియా ఆద్వర్యం లో ఎన్టీఆర్ విగ్రహం నుండి వైస్సార్ విగ్రహం వరకు నడక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గొలగాని వెంకట కుమారి మాట్లాడుతూ నగర ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించడములో ఫుడ్ సేఫ్టీ కృషి ఉందని అన్నారు. ఆహార పదార్థాల నాణ్యతపై ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి విక్రయదారులకు నాణ్యమైన , పరిశుభ్రమైన పదార్థాలు తయారు చేయడంలో కూడా అవగాహనా కల్పించాలన్నారు. అనంతరం ఫుడ్ సేఫ్టీ సంస్థ డైరెక్టర్ మాట్లాదుతూ నాణ్యమైన ఆహార పదార్థాలు తీసుకోకపోతే ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని అన్నారు.



ఈట్ రైట్ మేళాను విశాఖపట్నంలోని ది పార్క్ హొటల్లో ఉదయం 10 గంటలకు జి వి ఎం సి కమీషనర్ డాక్టర్ లక్ష్మి శా కూడా మాట్లాడి అందరిలో అవగాహనా కల్పించారు. ఇతర ప్రముఖులు శ్రీ. పి ముత్తుమారన్, డైరెక్టర్ FSSAI సదరన్ రీజియన్, డా. కె జగదీశ్వరి డైరెక్టర్, ఇన్సిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, విజయవాడ, శ్రీ. విజయ్ కుమార్ కమాండెంట్, యూనిట్ కమాండర్ సి ఐ ఎస్ ఎఫ్ యూనిట్ విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్. ఫిట్నెస్ ట్రైనర్ అయిన శ్రీమతి పద్మినీఆడళ్ల మరియు స్టార్లెట్ న్యూట్రిషన్ సెంటర్లోని సీనియర్ కన్సల్టెంట్ న్యూట్రిషనిస్ట్ శ్రీమతి సూర్య దీప్తి ద్వారా నిపుణుల చర్చలు జరిగాయి, వారు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఫిట్నెస్ యొక్క ప్రాముఖ్యత మరియు ఉప్పు మరియు తక్కువ సమతుల్య ఆహారం యొక్క ఆవశ్యకత గురించి మాట్లాడారు. షుగర్.వినూత్నమైన మరియు అదే సమయంలో ప్రభావవంతమైన వాకథాన్ మరియు మేళా మాధ్యమం ద్వారా విశాఖపట్నం ప్రజలలో సురక్షితమైన ఆహారం, ఆరోగ్యకరమైన ఆహారం మరియు స్థిరమైన ఆహారం అనే సందేశాన్ని ప్రచారం చేయడానికి ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ తీసుకున్న ప్రయత్నాలను గౌరవనీయమైన మేయర్, జీవీఎంసీ అభినందించారు. ,75 సంవత్సరాల



భారతదేశ స్వాతంత్ర్యం మరియు దాని ప్రజలు, సంస్కృతి మరియు విజయాల యొక్క అద్భుతమైన చరిత్రను జరుపుకోవడానికి మరియు స్మరించుకోవడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన ఆజాదీ కా అమృత్ మహొత్సవ్ను జరుపుకోవడానికి ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఈ మేళా నిర్వహించింది. ఈ కార్యక్రమాల ద్వారా, ఆరోగ్యకరమైన మరియు సుసంపన్నమైన భారతదేశం కోసం సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన ఆహారం అనే సందేశాన్ని ప్రచారం చేయడం ముఖ్య ఉద్దేశం.



*కె. ఎల్ యూనివర్సిటీ లో జరిగిన 34వ నేషనల్ అండర్ 8 ఇయర్స్ ఓపెన్ బాల, బాలికల చెస్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న వై విక్రాంత్ రెడ్డి.*

## భవిష్యత్‌ను ఎదుర్కోవడానికి యువత సిద్ధం కావాలి

### - ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఏయూ (విజయభాను న్యూస్) : భవిష్యత్‌ను ఎదుర్కొవడానికి యువత ఎల్లవేళలా సిద్దం కావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పరిశ్రమల నూతన సాంకేతికతలపై యువత అవగాహన పొందాలన్నారు. ప్రతీ వ్యక్తి తనలోని అంతర్గత శక్తిని మేల్కొల్పాలన్నారు. భవిష్యత్తులో స్వల్పకాలికి డిజిటల్ శిక్షణ తరగతులు వస్తాయన్నారు. విద్య వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందిచుకోవాలన్నారు. రాష్ట్ర యువత ఉపాధి అవకాశాలను కల్పించే స్థాయికి ఎదగాలని రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ విజయసూత్రాలను తెలుసుకోవాలన్నారు. జ్ఞానానికి నైపుణ్యం జోడించాలని దీనికి అవసరమైన ప్రేరణ అధ్యాపకులు అందించాలన్నారు. అభ్యసన విధానం, మార్పును ఆకలింపు చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో ప్లేస్‌మెంట్స్ సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. విలువలతో కూడిన అభ్యసన విధానం, నిబద్దత భారతీయ విద్యార్థులకు సంపదగా నిలుస్తాయన్నారు.

కార్యక్రమంలో భాగంగా ఆచార్య ఆర్.విజయశాంతి స్మారక పురస్కారాన్ని ప్రతిభ చూపిన విద్యార్థికి ప్రధానంచేశారు. విభాగ జర్నల్‌ను వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ఇంచార్జి విభాగాధిపతి ఆచార్య కె.రమాసుధ, ఆచార్య శివ క్రిష్ణారావు, ఆచార్య భాస్కర రెడ్డి, ఆచార్య శ్రీను నాయక్, ఆచార్య నాయక్, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యార్థులు "గీతం రాయబారులు"

## ప్రత్యేక పట్టభద్రుల దినోత్సవంలో రిజిస్ట్రార్




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో స్టడీ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రవేశాలు పొందిన వివిధ దేశాల విద్యార్థులను అంతర్జాతీయంగా గీతం పేరు ప్రఖ్యాతులను విస్తరింప చేసే గీతం రాయబారులుగా పరిగణిస్తామని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పేర్కొన్నారు. గీతంలో వివిధ కోర్సులు విజయవంతంగా పూర్తి చేసుకుని స్వదేశాలకు తిరిగి వెళుతున్న విద్యార్థులకు శనివారం తేది:14-05-2022న నిర్వహించిన ప్రత్యేక పట్టభద్రుల కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థుల కోసం ప్రణాళికాయతంగా చర్యలు తీసుకుంటోందని, చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల ద్వారా తీర్చిదిద్దుతోందన్నారు. విద్యార్థులు దేశానికి, సమాజానికి ఉపయోగపడేలా తమ మేధస్సును ఉపయోగించాలని పిలుపునిచ్చారు. గీతం అంతర్జాతీయ విద్యా వ్యవహారాల విభాగం డైరక్టర్ కె.పి.సి.కిషన్ మాట్లాడుతూ 54 దేశాలకు చెందిన 400 మంది విదేశీ విద్యార్థులు గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో వివిధ కోర్సులు అభ్యసిస్తున్నారని తెలిపారు. ఏటా విదేశీ విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో తదనుగుణంగా సౌకర్యాలపై దృష్టి సారించామన్నారు. భారతీయ సంస్కృతి, విద్యావిధానం పట్ల విదేశాలలో ఆదరణ పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఏడాది 68 మంది విదేశీ విద్యార్థులు వివిధ కోర్సులు పూర్తి చేసుకున్నారని తెలిపారు. కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అభినందించి సర్టిఫికేట్‌లను అందజేశారు. కార్యక్రమంలో గీతం పరీక్షా విభాగాల అధికారులు తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

**1 . "సాఫ్ట్‌వేర్ ఇంజనీర్" నాకల : ఘన దేశీ విద్యార్థి అయ్యాబా**


సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనేది నా చిన్ననాటి కల. ఘనా దేశానికి చెందిన నాకు భారత ప్రభుత్వం స్కాలర్‌షిప్ లభించడంతో ఎన్నో పరిశీలనల తరవాత గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకున్నా. ఇక్కడి వాతావరణం, అధ్యాపకులు, విద్యార్థుల సహకారం మరవలేనిది. ప్రస్తుతం బ్యాచ్‌లర్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ (బిసిఎ) కోర్సు పూర్తిచేశాను. మాదేశానికి తిరిగి వెళ్ళి ఏదైనా ఐటి కంపెనీలో దేశానికి సేవలు అందిస్తా. తిరిగి ఉన్నత విద్యకోసం భారతదేశానికే తిరిగి వచ్చి గీతంలో చేరాలనేది నా ఆకాంక్ష.

**2. పర్యావరణ పరిరక్షకుడిగా మారుతా: లైబేరియా దేశ విద్యార్థి ఇమ్యాన్యుయల్ సుహ**

గీతంలో ఎమ్మెస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోర్సు పూర్తి చేశాను. పర్యావరణ శాస్త్రంలో సమకాలీన అంశాలపై లోతైన అవగాహన ఏర్పడటానికి గీతం అధ్యాపకులు ఎంతో సహకరించారు. సురక్షితమైన ఆవరణ వ్యవస్థను నిర్మించడానికి, సుస్థర అభివృద్ధికి నావంతు కృషిచేస్తాను. గీతంలో కోర్సుల భోధనా విధానం, ఖచ్చితమైన సమయపాలన నాకు ఎంతో నచ్చింది.

**3, ఛార్టడ్ అకౌంటెంట్ కావాలన్నది లక్ష్యం: జింబాబ్వే విద్యార్థిని ఫెలీస్టాస్**

గీతంలో బికాం ఆనర్స్ కోర్సు పూర్తి చేసాను. ఛార్టడ్ అకౌంటెంట్ కావాలన్నది నా లక్ష్యం. ఇక్కడ అధ్యాపకుల శిక్షణ, విద్యార్థుల సహకారం మరువలేనిది. ప్రారంభంలో ఇక్కడి ఆహరం, భాష కొద్దిగా ఇబ్బంది పెట్టిన కఠిన పరిస్థితులను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇచ్చింది. మంచి స్నేహితులు లభించారు.



## వలస పక్షులను కాపాడుకుందాం

### - జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకుందాం

### - గ్రీన్ క్లైమేట్ టీం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): వలస పక్షులను కాపాడుకుందాం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకుందాం అని విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్, గ్రీన్ క్లైమేట్ టీం ప్రతినిధి అయిన సాయి ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం రెవిన్యూ లేఅవుట్ లో నిర్వహించిన. ప్రపంచ వలస పక్షుల పరిరక్షణ దినోత్సవం కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి పర్యావరణ హితంగా జీవించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత మొక్కలు అంట్లు కట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జె వి రత్నం పాల్గొని మాట్లాడారు.

## ఏపీ ఐసెట్-2022 నోటిఫికేషన్ విడుదల

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): రాష్ట్ర వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ ఐసెట్-2022 నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సెట్ కన్వీనర్ ఆచార్య ఎన్. కిషోర్‌బాబు తెలిపారు. జూన్ 10వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తామన్నారు. అపరాధ రుసుముతో జూలై 9వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు జూలై 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. పూర్తి వివరాలు, దరఖాస్తు చేయడానికి ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్ cets.apsche.ap.gov.in ను సందర్శించాలని సూచించారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com